నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
బుధవారం
15.10.2025

# పంటలు ఎండుతున్న పట్టించుకునే నాధుడు కరువు

- నెల రోజులుగా లిఫ్ట్ నీళ్లు రాక ఎండిపోతున్న పంటలు - కాలిపోయిన లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్, రిపేరుకొచ్చిన మోటర్లు- వర్షపు నీళ్లతో వ్యవసాయం సాగు చేస్తున్న రైతులు- నెర్రెలు బారిననేల, ఎండుతున్న వరి పైరు- లక్షల్లోఅప్పులు తెచ్చి పంటపెట్టుబడి పెట్టి సేద్యం చేసిన
- కౌలు రైతుల కన్నీటి ఘోష- ఆకుపాముల కోదండరామస్వామి లిఫ్టు ఎత్తిపోతల
- పథకం పరిధిలోని రైతుల ఆవేదనపై ప్రత్యేక కథనం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 14**

మునగాల:పచ్చని పంటలు ఎండిపోతున్న పట్టించుకునే నాధుడు కరువు అవడంతో ఆరుగాలం కష్టపడి అప్పులు తెచ్చి వ్యవసాయం సేద్యం చేస్తున్న రైతులు అష్ట కష్టాలు పడుతున్న సంఘటన మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఆకుపాముల కోదండ రామస్వామి లిఫ్ట్ ఎత్తిపోతల పథకం పరిధిలో నెలకొన్నది, గతనెల రోజులుగా లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్ మరియు మోటర్లు కాలిపోవడంతో లిఫ్ట్ ద్వారా పంట పొలాలకు సాగునీళ్లు అందించడంలో అధికారుల నిర్లక్ష్యం మూలాన పచ్చని పొలాలకు సాగు నీళ్లు లేక, లిఫ్టు పరిధిలోని రైతులు ఈమధ్య కురిసిన వర్షం నీళ్లతోటే సాగుచేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారు, వందలాది ఎకరాల్లో వరిపంట పైరు పొట్టదశలో ఉండగా సాగునీళ్లు లేక భూమి నెర్రెలు తేలడంతో పచ్చని పొలాలు ఎండిపోతున్నాయి, ఇంత జరుగుతున్న స్థానిక అధికార యంత్రాంగం మరియు లిఫ్ట్ నిర్వహాకులు లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్ మరియు మోటార్లు రిపేరు చేసి సాగునీళ్ళు అందించడంలో నేటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్ మరియు మోటర్లు రిపేరు చేయించి సాగునీళ్లు అందించి ఎండుతున్న పచ్చని పంట పొలాలను కాపాడాలని పలువురు రైతులు కోరుతున్నారు. తక్షణమే సాగునీళ్ళు విడుదల చేసి ఎండుతున్న పంటలు కాపాడాలి గడ్డం విజయ్, కౌలు రైతు మునగాల గ్రామానికి చెందిన కౌలు రైతు గడ్డం విజయ్ ముకుందాపురం గ్రామ శివారులో 10 ఎకరాల పొలం కౌలుకు తీసుకొని సేద్యం చేస్తుండగా, గత నెల రోజులుగా నీళ్లు లేక తన పంట పొలం పూర్తిగా ఎండిపోయే దశలో ఉన్నదని, ఒకటి రెండు రోజుల్లో లిఫ్ట్ పంపుల ద్వారా సాగునీళ్లు విడుదల చేయకపోతే పొట్ట దశలో ఉన్న తన వరి పంట పూర్తిస్థాయిలో ఎండిపోతుందని ఇప్పటికే మూడు లక్షల రూపాయలు అప్పులు తెచ్చి తాను వ్యవసాయం చేస్తున్నానని తనలాగే సన్న చిన్న కారు రైతులు మరియు కౌలు రైతులు అనేకమంది సాగునీళ్లు లేక తమ పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని, కావున తక్షణమే స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మరియు అధికారులు స్పందించి లిఫ్ట్ మోటర్లు రిపేరు చేయించి సాగునీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.



# ప్రతి స్థాయి కార్యకర్తలను సంప్రదించాకే డీసీసీ అధ్యక్షుడి నియామకం

## - ఏఐసీసీ పరిశీలకుడు రాజ్?పాల్ కరోలా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లాలోని ప్రతి నియోజకవర్గం, మున్సిపాలిటీ, వార్డులు సందర్శించి అట్టడుగు స్థాయి కార్యకర్తలతో సంప్రదించిన తర్వాతే కొత్త నాయకులను నియమిస్తారని ఏఐసీసీ పరిశీలకుడు రాజ్?పాల్ కరోలా స్పష్టం చేశారు. మంగళవారం డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక కోసం పట్టణంలోని ఆర్ అండ్?బీ గెస్ట్ హౌస్?లో కామారెడ్డి నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అబ్జర్వర్ రాజ్?పాల్ కరోలా.. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షుల అభిప్రాయాలను స్వీకరించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడిగా కైలాస్ శ్రీనివాస్ రావును తిరిగి ఎన్నిక చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.అనంతరం రాజ్?పాల్ కరోలా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కులం, మతం సంబంధం లేకుండా సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అందరినీ కలుపుకుని పోతుందన్నారు. యువకులు, విద్యావంతులు, సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వ్యక్తులకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.అధ్యక్షుడి ఎన్నికలో ప్రతిఒక్కరి అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటామన్నారు. తమ పర్యటన తర్వాత నియామకాలను ఖరారు చేయడానికి రాష్ట్ర నాయకత్వానికి నివేదికలు అందిస్తామన్నారు. ఎవరైనా అధ్యక్ష పదవి కావాలనుకునేవారు తమకు దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. అందరూ పాతవారినే కోరుకుంటే తిరిగి ఆయనని ఎన్నుకునే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించిన కైలాస్? శ్రీనివాసరావును తిరిగి నియమించాలని నియోజకవర్గం మొత్తం కోరిందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్? అలీ అన్నారు. శ్రీనివాసరావును మార్చాలని నిర్ణయిస్తే ఇతర మంచి అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ దేశవ్యాప్త కార్యక్రమమని, ఇది పార్టీని పటిష్టం చేయడానికి పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్న కూతురు పై అత్యాచారం కేసులో నిందితుని కి జైలు శిక్ష జరిమాన

- అత్యాచారం కేసులో ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితునికి సంవత్సరంలోపే జైలు శిక్ష- నేరం చేసిన నేరస్తులు ఎంతటి వారైనా చట్టం నుండి తప్పించుకోలేరులి .- నిందితునికి శిక్ష పడేలా కృషిచేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తేదీ 21 జనవరి 2025 నాడు బాన్సువాడ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ సూర్యదేవర విజయభారతి బాన్సువాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం, 11.01.2025 నుండి 17.01.2025 వరకు పాఠశాలకు సంక్రాంతి సెలవులు ప్రకటించబడ్డాయి. అందరూ విద్యార్థులు తమ స్వగ్రామాలకు వెళ్లి, 18.01.2025 నాడు హాస్టల్కు చేరుకున్నారు. అయితే ఒక విద్యార్థి మూడు రోజుల ఆలస్యం చేసి పాఠశాలకు హాజరయ్యారు. అదే రోజున ఆ విద్యార్థిని మెడికల్ చెకప్ కోసం హాస్పిటల్కు పంపించమని ఆ విద్యార్థి యొక్క బాబాయి కోరినారు. నేను మరియు విద్యార్థి క్లాస్ టీచర్ ఆ విద్యార్థిని ఒక గదిలో పిలిచి అడిగినప్పుడు, ఆమె సంక్రాంతి సెలవులలో తమ స్వగ్రామాలకు వెళ్ళినపుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో తన తండ్రి బలవంతంగా లైంగికంగా అనుచితంగా ప్రవర్తించాడని తెలిపింది. కావున వెంటనే బాన్సువాడ పోలీస్ స్టేషన్కు తెలియజేయగా, పోలీసులు ఫిర్యాదు స్వీకరించి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిశోధనలో భాగంగా కుటుంబ సభ్యులను, గ్రామస్తులు విచారించి బదితురాలి తండ్రిని నేరస్తునిగా గుర్తించి పోక్సో చట్టం కింద అరెస్ట్ చేశారు. ఇట్టి విషయములో సాక్షులను విచారించి, సరైన సాక్ష్యాలను సేకరించి నేరస్తుడి పై కోర్టులో పోక్సో కేసులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన గౌరవ జిల్లా న్యాయమూర్తి సిహెచ్. వి.ఆర్.ఆర్.వర ప్రసాద్, నిందితుడిపై ఏడు సంవత్సరాల జైలు శిక్ష మరియు ?30,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "సమాజంలో నేరం చేసినవారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహవంతంగా న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణను వేగవంతంగా జరిపి, కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని" తెలిపారు.ఈ కేసును సరైన పద్ధతిలో విచారించిన అప్పటి బాన్సువాడ డి.ఎస్.పి. టి. సత్యనారాయణ, పోలీస్ తరపున వాదనలు వినిపించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత డి.ఎస్.పి. యం. విట్టల్ రెడ్డి, బాన్స్ వాడ పట్టణ పోలీసులను, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్ జి. సాయిలను జిల్లా ఎస్పీ అభినందించారు.

# రాజన్న దర్శనాలపై ప్రభుత్వ నిర్ణయానికి బీజేపీ స్వాగతం

## బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

## వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల దర్శనాలను నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తూ ఇటీవల ఆందోళన చేపట్టిన భారతీయ జనతా పార్టీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించింది భక్తుల మనోభావాలను దెబ్బతినకుండా ఆలయ ఆవరణలోనే దర్శనాలు అర్జిత సేవలు కొనసాగించాలన్న పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ సూచనలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడం హర్షదాయకమని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ తెలిపారు బుధవారం పట్టణంలోని ఆలయ పరిసరాల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు కొనసాగడం అభినందనీయం అన్నారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ భక్తులను రాజన్న దర్శనం నుండి దూరం చేయడం తప్పు అని అన్నారు భక్తుల విశ్వాసాలను కాపాడడం హిందువుల మనోభావాలను గౌరవించడం బీజేపీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధికి మేమెప్పుడూ వ్యతిరేకం కాదు. కానీ అభివృద్ధి పేరుతో భక్తులపై అన్యాయం జరగకూడదు అని పేర్కొన్నారు భీమన్న ఆలయంలో అర్జిత సేవల మార్పులను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు మా పోరాటం ఇక్కడ ఉన్న లోకల్ కాంగ్రెస్ నాయకులకు అర్థం కాలేదు కానీ రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ వారికి అర్థమై మా పార్లమెంట్ సభ్యుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ సలహాలతో సమాలోచనలు జరిపి తీర్పు వెలువరించడం హర్షించదగ్గ విషయం అన్నారు దేవాలయాల నిర్మాణాల్లో కాంక్రీటు కాకుండా సంప్రదాయ రాతి నిర్మాణాలకే ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం మహేష్ పొన్నాల తిరుపతిరెడ్డి లింగంపల్లి శంకర్ సంటి మహేష్ రేగుల రాజ్ కుమార్ మెరుగు లక్ష్మణ్ పిన్నింటి హనుమాన్లు వివేక్ రెడ్డి గుంటి కనకయ్య నరేందర్ శేఖర్ చిక్కుడు మల్లేశం జవాజి శేఖర్ జూకంటి అఖిల్ రేగుల శ్రీకాంత్ నామాల శేఖర్ బుర్ర మనీష్ గుడిసె మనోజ్ రేగుల సంతోష్ బిల్లా కృష్ణ బాలరాజు శేఖర్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# సచివాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో చిరంజీవిలి..

**మార్కాపూర్ అక్టోబర్ 14 నీ లగిరి వార్త ప్రతినిధి.**

మార్కాపురం పట్టణంలోని బాబుజి కాలనీ లోని తొమ్మిదో సచివాలయాన్ని ఎమ్మార్వో చిరంజీవి ఆకస్మికంగా తనిఖీ చేసి, వార్డ్ సచివాలయం సిబ్బంది యొక్క బయోమెట్రిక్ హాజరును పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలతో పాటు స్మార్ట్ కార్డ్ పంపిణీలో ఆలస్యం జరగకుండా చూసు కోవాలని సచివాలయం సిబ్బందికి ఆదేశించారు......



# వారం లోగా భూభారతి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెవిన్యూ అధికారులకు ఆదేశాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వారం రోజులలోగా భూభారతి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మహమ్మద్ నగర్, బిచ్కుంద, గాంధారి, లింగంపేట మండలాల తహసిల్దార్లతో సమావేశం నిర్వహించి భూభారతి పెండింగ్ దరఖాస్తుల ప్రగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎదుర్కొంటున్న ప్రజల భూ సమస్యను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించి సంబంధిత రైతులకు న్యాయం చేయవలసిన బాధ్యత అధికారుల పైన ఉన్నదని అన్నారు. వెంటనే ప్రత్యేక డ్రైవర్ నిర్వహించి మీ మండలాల్లో ఉన్న భూభారతి దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన వారం రోజుల్లోగా పరిష్కరించాలని తహసిల్దార్లను ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారం త్వరగా జరిగేలా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ మరియు సంబంధిత ఆర్డీవోలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థసింహారెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, కలెక్టరేట్ సూపరెంటిండెంట్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలి

- టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నిర్మల్ జిల్లా బైసా టౌన్ లో నిర్వహించిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ ( డిసిసి) అధ్యక్షుల ఎంపిక నేపథ్యంలో ఏఐసీసీలు ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలోని పరిశీలకులు అజయ్ సింగ్, పిసిసి పరిశీలకులు, మిద్దెల జితేందర్, టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ,గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు, నారాయణ రావు పటేల్,మాజీ మంత్రి గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారీ, ఎమ్మెల్యే శ్రీమతి రేఖ శ్యామ్ నాయక్, గ్రంథాలయ చైర్మన్ అర్జుమాంద్ అలీ, జడ్పీ చైర్మన్ శ్రీమతి ధన్వాన్తరీ,జిల్లా కోఆర్డినేటర్ రాంభూపాల్,లకవత్ దాణపతి, డిసిసి అధ్యక్షులు కూచూరి శ్రీహరి గారు, జిల్లా కేంద్రంలో పర్యటించారు, మంగళవారం భైంసా రోడ్డులో ఉన్న గౌరీ శంకర్ ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం ఒంటిగంటకు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో స్థానిక నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు హైకమాండ్ నడుం బిగించిందని తెలిపారు.





# జిల్లా లో ఇసుక అక్రమ రవాణా పకడ్బందిగా చర్యలు చేపట్టాలని

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మంగళవారము కలెక్టర్ చాంబర్ లో సంబంధిత అధికారులతో ఇసుక రవాణా పై సమావేశము నిర్వహించారు.జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇర్రిగేషన్, గ్రౌండ్ వాటర్, రెవెన్యూ శాఖల సమన్వయంతో జాయిట్ ఇన్స్పెక్షన్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) లింగ్యా నాయక్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, ఎ.డి.మైన్స్ సత్యనారాయణ, గ్రౌండ్ వాటర్ ఎ డి రవి, ఎ ఓ పర్వీన బేగం,డి సెక్షన్ సుపరిండేన్డెంట్ మున్నిర్, ఇ డి ఎం మహమూద్ , తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో కరోనా సమయంలో తల్లిబి దండ్రులను కోల్పోయిన పిల్లలకు

## జూమ్ ద్వారాసమావేశం నిర్వహించి వారి యోగ క్షేమాలపై ఆరా తీసిన

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మంగళవారము శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జూమ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ పిల్లలతో మాట్లాడుతూ వారి సమస్యలను, యోగ క్షేమాలను, ఆరోగ్యం బివిద్య లను గురించి, అలాగే శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిన ఆర్థిక సహాయం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పిల్లలు కూడా కలెక్టర్ తో మాట్లాడారు.. అందరూ బాగా చదువుకొని, భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ లింగా నాయక్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి,బి ఆర్ బి కో ఆర్డి నేటార్ కాంతారావు, డి సి పి ఓ శ్రీకాంత్, పి ఓ ఆంజనేయులు , సిబ్బంది పాల్గొన్నారు.



# అండర్ 23 జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ ఏర్పాట్లను పరిశీలించిన

## మేయర్,ఎమ్మెల్యే, బల్దియా కమిషనర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రేపటి నుండి 18 వరకు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం జే ఎన్ ఎస్ వేదికగా జరగనున్న అండర్- 23 జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ నిర్వహణ నేపద్యం లో ఏర్పాట్లను నగర మేయర్ గుండు సుధారాణి స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు లు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు హన్మకొండ జిల్లా డి వై ఎస్ ఓ అశోక్ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఈ ఈ లు రవి కుమార్ మాధవి లత డి ఈ సారంగం ఏ ఈ లు హరికుమార్ సరిత తదితరులు పాల్గొన్నారు.



# శాసనసభ స్పీకర్లు, శాసన మండలి చైర్మన్ స్టడీ టూర్ కి వెళ్లిన

## శాసనమండలి డిప్యూటీ - చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వివిధదేశాల శాసనసభ స్పీకర్లు, శాసన మండలి చైర్మన్ లు, శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ లతో స్టడీ టూర్ ఆయా దేశాల పార్లమెంట్ వ్యవస్థ చట్టాల పై అధ్యయణం కోసం చేస్తున్న పర్యటన లో భాగంగా లండన్ వెళ్లిన సందర్బంగా లండన్ లోని కింగ్ హెన్రీ రోడ్డు లో గల అంబెడ్కర్ నివసించిన నివాసము వారి స్మారక భవనము మ్యూజియం, లైబ్రరీ ని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తో కలసి సందర్శించి పరిశీలించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి డిప్యూటీ చైర్మన్

**డా :బండా ప్రకాష్ ముదిరాజ్.**



# వీధి దీపాలు సక్రమం గా పనిచేసేలా చూడాలి

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

## ఎలక్ట్రికల్ సిబ్బంది తో వీధి దీపాల నిర్వహణ పై సమీక్ష

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బల్దియా వ్యాప్తం గా అన్ని డివిజన్ లలో వీధి దీపాలు సక్రమం గా పనిచేసేలా చూడాల్సిన బాధ్యత ఎలక్ట్రికల్ సిబ్బందిదేనని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ స్పష్టం చేశారు.మంగళవారం నక్కల గుట్ట లోగల సర్కిల్ కార్యాలయం లో ఎలక్ట్రికల్ అధికారులు సిబ్బంది తో వీధి దీపాల నిర్వహణ పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ సిబ్బంది పని తీరు ను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ ఒక్కో ఎలక్ట్రికల్ సిబ్బందికి ఎన్ని సిసిఏంఎస్ బాక్స్ లు కేటాయించారని? వాటిలో ఎన్ని పని చేసే స్థితి లో ఉన్నాయని? ఎన్ని అచేతనం గా ఉన్నాయని సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు,వీధి దీపాల గురించి డివిజన్ వారిగా సమీక్షించిన కమిషనర్ ఎన్ని లైట్ లు పని చేస్తున్నాయి?ఎన్ని పని చేయడం లేదు? ఎన్ని మరమ్మతులకు వెళ్ళాయి? సంబంధింత వివరాలను అడిగి తెలుసుకున్నారు.వీధి దీపాలు సక్రమం గా పని చేయడానికి మనకు అవసరమైన సామాగ్రి



మెటీరియల్ ఏమిటి? తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.కార్పొరేటర్ ల నుండి వీధి దీపాల గురించి ఫిర్యాదులు వస్తున్నాయని ఫీల్డ్ స్థాయి లో సిబ్బంది అందుబాటులో ఉండాలని వీధి దీపాలు వెలిగేలా చూడాలని సూర్యోదయం కాగానే వీధి దీపాలు బంద్ చేయాలని సూర్యాస్తమయం కాగానే వీధి దీపాలు వెలిగేలా చూడాలని క్షేత్ర స్థాయి సమస్యల పట్ల వేగం గా స్పందించి వీధి దీపాలు వెలిగేలా చూడాలని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఈఈ లు రవికుమార్ మాధవి లత డిఈ కార్తీక్ రెడ్డి ఏఈలు సరిత నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో వీధి దీపాలను తనిఖీ చేసిన కమిషనర్

## 14,15,16 డివిజన్ లలో ఆకస్మిక సందర్శన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

క్షేత్ర స్థాయి లో వీధి దీపాల పనితీరును కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మంగళ వారం 14,15 ,16 డివిజన్ లలో ఆకస్మికం గా తనిఖీ చేశారు.ఈ సందర్భం గా ఆయా డివిజన్ల లోని సిద్దయ్య హెూటల్ బాలాజీ నగర్ 100 ఫీట్ల రోడ్డు కీర్తి నగర్ కట్ట మల్లన్న చెరువు మెయిన్ రోడ్డు వెంకట్రామ జంక్షన్ తదితర ప్రాంతాల్లో పరిశీలించారు. ఈ సందర్భం గా స్థానికం గా ఉండే గల్లి లోకి వెళ్ళి స్థానికుల తో వీధి దీపాలు ప్రతి రోజు వెలుగుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు వెంకట్రామ జంక్షన్ లో ఫౌంటైన్ పనిచేయకపోవడాన్ని గమనించిన కమిషనర్ ఎందుకు పని చేయడం లేదని అధికారులను అడిగి తెలుసుకొని పని చేసేలా చూడాలన్నారు.కోటి లింగాల ప్రాంతంలో చాలా రోజుల నుండి వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు కమిషనర్ కు ఫిర్యాదు చేయగా వెంటనే వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఎలక్ట్రికల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ మాధవి లత ఏ ఈ లు సరిత నరేష్ లైన్ మెన్ లు తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ సర్వీస్ అవార్డు అందుకున్న డాక్టర్ షేక్ మహబూబ్ వలి

## 18 డాక్టరేట్ అవార్డులు పొందిన జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహబూబ్ వలి

**మార్కాపురం అక్టోబర్ 14 నీలగిరి వార్తా ప్రతినిధి.**

మార్కాపురం కర్ణాటక బెంగళూరు నగరంలో రవీంద్ర కళాక్షేత్రం లో జరిగినటువంటి గ్లోబల్ ఎంటరర్ ప్రైస్ నేషనల్ ఎచీవర్ అవార్డ్స్ 2025 సంవత్సర బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు అందుకున్న ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి. భారతీయ సైన్యంలో ఉత్తమ సేవలు అందించినందుకు మరియు సామాజిక సేవ రంగంలో చేస్తున్నటువంటి వివిధ సేవలకు గమనించి గ్లోబల్ ఎంటర్ప్రై స్ వారు డాక్టర్ షేక్ మహబూబ్ వలి ని ఈ అవార్డును దక్షిణ భారతదేశ యాక్టర్ మరియు కొరియోగ్రఫీ దానియ, కర్ణాటక హాస్యనటుడు మైసూర్ రమణ మరియు కర్ణాటక కొరియోగ్రఫీ డాక్టర్ భార్గవ ఈ అవార్డునుప్రధానం చేశారు. ఈ అవార్డుతో డాక్టర్ షేక్ మహబూబ్ వలి అందుకున్న 105 అవార్డు. డాక్టర్ షేక్ మహబూబ్ వలిపేరు మీద ఎనిమిది ప్రపంచ రికార్డులు నమోదయి ఉన్నాయి మరియు వివిధ రంగాల ద్వారా 18 డాక్టరేట్ అవార్డులు అందుకున్నారు. ఈ నెలలో షేక్ మహబూలి వలి కర్ణాటక అచివావర్ అవార్డు, గాంధీ ఇంటర్నేషనల్ పీస్ అవార్డు, ఎవరెస్ట్ అవార్డు అందుకున్నారు మరియు ఈనెల 19 తేది నా కంపేనియన్షిప్ కమ్యూనిటీ చేంజ్ మేకర్ అవార్డు విజయవాడ లో అందుకోనన్నరూ.



# అసైన్మెంట్ భూములును పరిశీలించిన తహసీల్దార్

**మార్కాపూర్ అక్టోబర్ 14 నీలాగిరి వార్త ప్రతినిధి.**

మార్కాపురం మండలం ఇడుపూర్ గ్రామములో అసైన్మెంట్ భూములు విషయమై తహసీల్దార్ రెవిన్యూ కోర్ట్ నందు తాళ్లపల్లి వెంకట సుబ్బారావు, రాచకొండ యలమందయ్య దాఖలు పరచిన ఫిర్యాదులు నందు పొందుపరిచిన భూములను ఆయన క్షేత్ర స్థాయిలో గ్రామ రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించినారు.



# చందుర్తి కస్తూరిబా స్కూల్లో పోషణ మాస ఉత్సవాలు

## ఐసీడీస్ సీడీపీఓ సౌందర్య సుప్రవేజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**






రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు రక్తహీనతపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వేములవాడ సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ బాలికలకు ముఖ్యంగా రక్తహీనతపై అవగాహన కల్పించారు మరియు వారి యొక్క వ్యక్తిగత పరిశుభ్రత మరియు వారు భవిష్యత్తులో ఎలాంటి ప్రాబ్లంస్ ఎదుర్కొంటారో వాటిని అధిగమించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే వాటి పైన అవగాహన కల్పించడం జరిగింది ఈ వ్యాసరచన పోటీలలో పిల్లలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ టి శంకరమ్మ మరియు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజ్ కుమార్ మరియు అంగన్వాడీ టీచర్లు భూజ్యోతి అనసూయ కేజీవీపి ప్రధాన ఉపాధ్యాయురాలు కల్పన మరియు ఉపాధ్యాయులు పిల్లలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మద్యం టెండర్లకు 193 దరఖాస్తులు

## - ఎక్షైజ్ సూపరింటెండెంట్ హన్మంత్ రావు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో 49 మద్యం షాపులకు దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. శనివారం వరకు 106 దరఖాస్తులు రాగా సోమవారం, మంగళవారం రెండు రోజుల్లోనే 83 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలోని కామారెడ్డి స్టేషన్ ఫరిదిలో మొత్తం 15 వైన్ షాపులకు 54 దరఖాస్తులు, దోమకొండ స్టేషన్ పరిధిలో 8 దుకాణాలకు 32, ఎల్లారెడ్డి పరిధిలో మొత్తం 7 వైన్ షాపులకు 25, బాన్సువాడ పరిధిలో 9 దుకాణాలకు 44, బిచ్కుంద పరిధిలో 10 వైన్ షాపులకు 38 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి నాలుగు రోజులు మాత్రమే సమయం ఉందని, ఆసక్తి కలిగిన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ హన్మంత్ రావు కోరారు.



# ప్రధాని మోడీ కర్నూలు పర్యటనను విజయవంతం చేయండి

## బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపు.

**మార్కాపురం అక్టోబర్ 14 నీలగిరి వార్తా ప్రతినిధి.**



మార్కాపురం ఈ నెల 16 న కర్నూలు లో జరుగు ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్రనాయకులు డాక్టర్ఏలూరిరామచంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోడీ జీఎస్టీ స్లాబ్‌లలో ఇటీవల చేసిన భారీ తగ్గింపు, వ్యాపార సౌలభ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు తెలిపారు.ప్రధాని పర్య టన పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ప్రధాని మోదీ రాక కోసం ప్రజలు వెయ్యి కళ్లతోఎదురుచూస్తున్నారని తెలిపారు.. జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబంలో ముందుగానే దీపావళి పర్వదినం వచ్చినట్లు ఉందన్నారు.మోదీ నాయకత్వంలో భారత ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కుతుందని, అందుకు ఉదాహరణ అంతర్జాతీయంగా మన దేశ ఆర్థిక వ్యవస్థ 4 వ స్థానానికి చేరుకోవడమేనని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని, అందులో భాగంగా విద్య, వైద్య, వ్యవసాయ రంగాలపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు, రైల్వే విస్తరణ, ఎయిర్‌పోర్టుల అభివృద్ధి, నేషనల్ హైవేలు నిర్మాణం వంటి కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులు వేగంగాముందుకుసాగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి విషయంలో కేంద్రం ఎల్లప్పుడూ సానుకూలంగా వ్యవహరించడం శుభ పరిణామమని అన్నారు.అంతర్జాతీయంగా మోదీ జరుపుతున్న ప్రతి పర్యటన దేశ ప్రజలకు కొత్త ఆశలు,ఆకాంక్షలు నింపుతుందని అన్నారు.ఈసారి కర్నూలు పర్యటనతో ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని అభివృద్ధికి సంబంధించిన పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు మెండుగా లభించనున్నట్లు ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు.మోదీ దూరదృష్టి, పారదర్శక పాలన, దేశం పట్ల ఉన్న నిబద్ధత వల్ల భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తోందని అన్నారు. కర్నూలు జిల్లా ప్రజలు ప్రధాని మోదీని ప్రత్యక్షంగా చూసేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.

# నిర్లక్ష్యపు నీడలో నిజాంపేట్ మున్సిపాలిటీలో రోడ్లు.....

## నిజాంపేట రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని బిజెపి డిమాండ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట్ లోని రోడ్ల అద్వాన పరిస్థితి పైన క్షేత్రస్థాయి పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో స్పెషల్ ఆఫీసర్ పరిపాలన కొనసాగుతున్నప్పటికీ ఇక్కడున్న అధికారుల నిర్లక్ష్య వైఖరి వలన ప్రజా పాలన అటకెక్కిందని నిజాంపేట్ లోని హనుమాన్ టెంపుల్ వద్ద నుండి కమాన్ వరకు రోడ్ల పైన గుంతలు పడి ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు ఇబ్బందుల గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రెండు నెలల క్రితం అంబేద్కర్ స్టాచ్ వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు నిరసన తెలియజేస్తే హుటాహుటిన రోడ్డుపైన కంకర చల్లి చేతులు దులుపుకున్నారని గతుకుల రోడ్ల పైన వాహనదారులు వాహనాల నడపడానికి ఇబ్బంది పడుతుంటే వారి దగ్గర నుండి చలానా రూపంలో ఏ విధంగా డబ్బులు వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత డిపార్ట్మెంట్ వారికి టార్గెట్లు పెట్టి వాహనదారులు నుండి చలాన్ల రూపంలో వసూలు చేస్తున్నారని ఆదర్శ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అని గతంలో శంకుస్థాపనలతో ఊదరగొట్టిన ప్రస్తుత హ్యాట్రిక్ ఎమ్మెల్యే గారి లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా శంకుస్థాపనలతోనే కాలం వెళ్లబుచ్చుతుందని ఇక్కడ ఉన్న కమిషనర్ ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల పైన చూపుతున్న శ్రద్ధ ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతుల కల్పనలో చూపడం లేదని నిజాంపేట మెయిన్ రోడ్డు పైన పరిస్థితి ఈ విధంగా ఉంటే నిజాంపేటలోని వివిధ కాలనీలలో రోడ్లు మరమ్మత్తులు చేయక డ్రైనేజీ మూతలు లేక చెత్త, దోమల సమస్యతో బాధపడుతున్నారని ఎన్ని వినతి పత్రాలు సమర్పించిన దున్నపోతు పైన వాన



కురిసినట్టుగా ఉంది కానీ సమస్యల పరిష్కారంలో శ్రద్ధ చూపడం లేదని ఇకనుండి నిజాంపేట ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రతి కాలనీలో భారతీయ జనతా పార్టీకి సంబంధించిన నాయకులు కార్యకర్తలు తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తూ ప్రజల పండగ భారతీయ జనతా పార్టీ ఉంటుందని ఇప్పటికైనా రాజకీయాలు మానిప్రజలకు కావలసిన కనీస మౌలిక వసతుల కల్పనలో ఇక్కడున్న ప్రజాప్రతినిధులు అధికారులు పనిచేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నిజాంపేట ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్ గుప్తా, సచిన్, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రచ్చ చక్రధర్, బిల్డర్ సెల్ అధ్యక్షులు పద్మ ప్రసాద్, నిజాంపేట బీజేవైఎం అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు సాయికిరణ్ తో పాటుగా ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ లపై బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దత్తు

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**



బీసీ రిజర్వేషన్ లను అమలు చెయ్యాలని ప్రజలంతా కోరుతున్న సందర్భంలో బీసీ రిజర్వేషన్ లపై హైకోర్టు స్టే ఇవ్వడం తగదని వెంటనే రిజర్వేషన్ లను కల్పించాలని కోరుతూ ఈ నెల 18 నాడు బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన బంద్ లో సిపిఐ జిల్లా శ్రేణులన్నీ పాల్గొని జయప్రదం చెయ్యాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ కోరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ లు అమలు చెయ్యాలని ప్రజలు రాష్ట్రాలు కోరుతుంటే బీజేపీ ప్రభుత్వం నిమ్మకనిరేతినట్లు వ్యవహారిస్తుందని అన్నారు,ఇప్పుడు బీజేపీ అసలు స్వరూపం బయటపడుతుందని అన్నారు. అగ్రవర్ణ కులాల వెనుకబడిన వారికీ ఏ రాష్ట్రం కానీ,ప్రజలు కానీ అడగలేదని,ఎక్కడా ధర్నాలు కానీ నిరసనలు జరగలేదని కానీ బీజేపీ ప్రభుత్వం 10 శాతం కూడా లేనివారికీ 10 శాతం రిజర్వేషన్ లు ఇచ్చి పార్లమెంట్ లో అమోదింప చేసుకొని సుప్రీమ్ కోర్టు విధించిన 50 శాతం పరిమితి కూడా మించిపోయిందని,ఇది బీజేపీ కి అగ్రవర్ణాలకు ఇచ్చే సహకారమని కానీ బీసీ లు అడిగితే మాత్రం చెయ్యట్లేదని ఇప్పటికైనా బీజేపీ నాటకాలు మానేసి బీసీ బిల్లును పార్లమెంట్ లో అమోదించాలని లేకపోతే బీసీ లు బీజేపీ ని రానున్న ఎన్నికల్లో తిరస్కరిస్తారని అన్నారు.బీసీ రిజర్వేషన్ లు అమలు అయ్యేంత వరకు సిపిఐ కార్యకర్తలు పోరాటాలకు నాయకత్వం వహించాలని కోరారు.

# ఓట్ చోర్ సంతకాల సేకరణ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన

రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు - జ్యోతి భీమ్ భరత్

- ఓట్ చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ విజయవంతం - జ్యోతి భీమ్ భరత్

- రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 20వేల - పైచిలుకు సంతకాల సేకరణ జరిగింది.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సామాజిక న్యాయం కోసం ఓటు చోరీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి పార్టీలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు జ్యోతి భీమ్ భరత్ పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే ఓట్ చోరీ కి వ్యతిరేక పోరాటానికి మద్దతుగా ప్రతి గ్రామంలో 100 సంతకాలు సేకరించామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ రాష్ట్రంలోనే మన జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని తెలుపుతూ రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో 20 వేల పైచిలుకు సంతకాల సేకరణ జరిగినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నుంచి నాయకులు మొదలు కార్యకర్తలు దాకా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేశారన్నారు.ఈ విజయానికి నాతో పాటు సహాయా సకరాలు అందించిన జిల్లా నాయకురాళ్ళు, నియోజకవర్గ అధ్యక్షురాలు బ్లాక్ మండల మున్సిపల్, అధ్యక్షురాలు కార్యకర్తలకు ధన్యవాదములు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భీంభారత్



# అనుమతి లేకుండా అక్రమ మట్టి తవ్వకాల జోరు

- వత్తాసు పలుకుతున్న అధికారులు
- లబోదిబోమంటున్న భూ నిర్వాసితులు

**తాండూర్, అక్టోబర్ 14 నీలగిరి వార్త:**





అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. తాండూర్ మండలంలోని అంతారం గ్రామ శివారులో నేషనల్ హైవే కాంట్రాక్టర్లు ఇలాంటి ప్రభుత్వా అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు కొనసాగిస్తున్నారు. పేదలను బెదిరించి అక్రమ మట్టి తవ్వకాలను రోజుకు వందలాది చొప్పున లారీలలో తరలిస్తున్నారు. భూ నిర్వాసితులు లారీలను అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారు. అంతారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 58, 2 లలో నిరుపేదైన దళితులకు ప్రభుత్వం లావణ్య పట్ట భూములను కేటాయించింది. సాగు చేసుకుంటున్నా రైతులను కొందరు వ్యక్తులు తల దూర్చుకొని అక్రమ మట్టి తవ్వకాలకు ప్రోత్సహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే వందలాది లారీల మట్టిలను తరలించి కాంట్రాక్టర్ సొమ్ము చేసుకుంటున్నప్పటికీ అడ్డుకోవలసిన అధికారులు వత్తాసు పలుకుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ విషయమై మండల తాసిల్దార్ తారాసింగ్ కు వివరణ కోరగా తనకు వచ్చిన దరఖాస్తులను అధికారులకు పంపడం జరిగింది తప్ప ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పారు. ఇదే విషయమై తాండూరు మైనింగ్ శాఖ ఏడి సత్యనారాయణను వివరణ కోరగా ఆ సర్వే నంబర్లలో తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పారు. భూ నిర్వాసితులను భయపెట్టి మట్టి తవ్వకాలను చేపట్టి లారీలలో తరలిస్తుండగా భయాందోళనకు గురైన భూ నిర్వాసితులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం కావాలని లిఖితపూర్వకంగా ఫిర్యాదుల పేర్కొన్నారు.

# పేదల నుంచి అన్యాయ వసూలుపై తీవ్ర అసంతృప్తి

**మల్కాజ్గిరి, అక్టోబర్ 14, 2025**





అహ్మద్‌గూడలోని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఈరోజు దమ్మాయిగూడలోని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్‌ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి) కార్యాలయాన్ని ముట్టడిస్తూ తీవ్రంగా ప్రతిబంధకట్టారు. ప్రతి నెలా లైన్‌మెన్ కోసం 8,000 రూపాయల జీతం వసూలు చేస్తూ, కేవలం పైప్ వాల్ ఇచ్చేందుకు మాత్రమే పేద ప్రజల నుంచి అన్యాయంగా డబ్బు తీసుకోవడానికి వ్యతిరేకంగా ఈ ప్రతిబంధక ప్రదర్శన జరిగింది. ఇలాంటి వసూళ్లు గత ఒక సంవత్సరం నుంచి జరుగుతున్నాయని లబ్ధిదారులు ఆరోపించారు. కార్యాలయ మేనేజర్ శ్రీ సతీష్ కలిసిన లబ్ధిదారులు తమ సమస్యలను వివరించారు. దీనిపై మాట్లాడిన మేనేజర్ , "లైన్‌మెన్ జీతం కోసం ఇప్పటికే ప్రభుత్వం బాధ్యత వహిస్తోంది. మీరు ఏమీ చెల్లించాల్సిన అవసరం లేదు" అని స్పష్టం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో హైమద్గూడ ప్రెస్ క్లబ్ సభ్యులు మరియు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు

# హైదరాబాద్ రోడ్డు బాగు చేయించాలి

- బైపాస్ పై శ్రద్ధ... రాష్ట్ర రాజధాని వెళ్లే రోడ్డుపై కూడా పెట్టండి
- ?బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్.

**తాండూరు, అక్టోబర్ 14 నీలగిరి వార్త:**



తాండూర్ బైపాస్ రోడ్డు భూ నిర్వాసితుల పరిహారం కోసం చూపిన శ్రద్ధ మాదిరిగానే తాండూర్ నుంచి హైదరాబాద్కు వెళ్లే రోడ్డు పై కూడా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శ్రద్ధ చూపాలని వికారాబాద్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బైపాస్ రోడ్డు భూ నిర్వాసితుల పరిహారం కోసం చేసిన కృషిని స్వాగతిస్తున్నట్లుగా తెలిపారు. ముఖ్య ంగా తాండూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే రాష్ట్ర రాజధాని రోడ్డు నరకంగా మారిందని అన్నారు. ప్రయాణం చేయాలంటేనే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సి గా మారిందని అంబులెన్స్ లో సైతం వెలలేని పరిస్థితి ఏర్పడిందని దీనిపై ఎమ్మెల్యే శ్రద్ధ చూపాలని అన్నారు. ఇటీవలనే ఆటో బోల్తా పడి అంబులెన్స్ టైర్లు ఊడిపోయి ప్రమాదంలో దెబ్బతిన్న బాధితులు జిల్లా ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. బైపాస్ పై ఉన్న శ్రద్ధ తాండూర్ నుంచి రాష్ట్ర రాజధానికి వెళ్లే రోడ్డుపై చూపాలని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ డిమాండ్ చేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## జిల్లా మహిళా అధ్యక్షులు పామేన జ్యోతి భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎన్నికల సంఘం అక్రమాలను ఎదిరించడం లో రాష్ట్రం లోనే ప్రథమ స్థానం లో నిలిచిన రంగారెడ్డి మహిళా కాంగ్రెస్ కు ధన్యవాదాలు రాహుల్ గాంధీ పిలుపు మేరకు దేశ వ్యాప్తం గా చేపట్టిన ఓటు చోరీ వ్యతిరేక పోరాటం లో భాగంగా చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగంగా రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ విభాగం ఇరవై వేల కు పైగా ప్రజల నుంచి సంతకాలను సేకరించి యావత్ తెలంగాణా లోనే ప్రథమ స్థానం లో నిలవడం జిల్లా మహిళా కాంగ్రెస్ శ్రేణులు సాధించిన ఘనత అని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ తెలిపారు ఈ విజయానికి కృషి చేసిన ప్రతి మహిళా కార్యకర్తలను నాయకులను ఆమె అబినందించారు. కేంద్ర ఎన్నికల సంఘం అక్రమాలను, దేశ ప్రజలకు వివరించి వారిని చైతన్య పరిచే కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ చేపట్టడం, అందులో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొనడం గర్వకారణమని తెలిపారు.
రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు గారి పిలుపు మేరకు, వారిచ్చిన ప్రోత్సాహం తో, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ బృందం వెల్లువెత్తిన ఉత్సాహం తో చేపట్టిన ఈ సంతకాల సేకరణ లో భాగంగా ప్రతి గ్రామం నుంచి కనీసం వంద శతకాలకు తగ్గకుండా సంతకారణ చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి జ్యోతి భీమ్ భరత్ కృతజ్ఞతలు. భవిష్యత్ ప్రజాస్వామ్య పరిరక్షణకు, సుపరిపాలనకు, మహిళా సాధికారికత పాటు బడి కృషి చేయడం లో, మరి ముఖ్యంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయ దానికి కృషిచేస్తామని అనే పత్రికా ముఖ ంగా తెలిపారు,ఈ విజయానికి నాతో పాటు సకరాలు అందించిన జిల్లా నాయకురాళ్ళు, నియోజకవర్గ అధ్య క్షురాలు బ్లాక్ మండల మున్సిపల్, అధ్య క్షురాలు కార్యకర్తలకు ధన్యవాదములు తెలియ జేసిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భీంభారత్ .





# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక – ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని (5) బెస్ట్ అవైలబుల్




పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 1 .సిధార్థ ఎక్సెలెన్స్ హై స్కూల్ వికారాబాద్, 2. కే.వి.ఎం. హై స్కూల్ కుల్కచెర్ల,3. డేఫోడ్ డీల్స్ హై స్కూల్స్ పరిగి, 4.సెంట్ మార్క్ హై స్కూల్ తాండూర్, 5. కర్ణం వెంకట్రావు మెమోరియల్ హై స్కూల్ కుల్కచెర్ల నందు విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్సు లో డి టి డి ఓ కమలాకర్ రెడ్డి, బి సి వెల్ఫేర్ మాధవ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేట్ ప్లేస్ టు వర్క్"గా అధికారిక గుర్తింపు పొందిన

## అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (ట్. రమేష్ ):**




ఫార్మా దిగ్గజం అరబిందో ఫార్మా 100% సబ్సిడరీ సంస్థ అయిన అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కు అరుదైన గుర్తింపు లభించింది. ప్రతిష్టత్మక గుర్తింపు అయిన "గ్రేట్ ప్లేస్ టు వర్క్"గా అధికారిక గుర్తింపు పొందినది. ఈ సందర్భంగా గడ్డపోతారం లో గల ఆపిటోరియా ఫార్మా యూనిట్ 2 లో ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ఉద్యోగుల సమిష్టి కృషికి నేడు గుర్తింపు...ఆపిటోరియా యూనిట్ 2 ప్లాంట్ హెడ్ శ్రీధర్ సూరత్ సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి సమిష్టి కృషివల్ల ఈ గుర్తింపు సాధ్యమైయ్యిందని ఆపిటోరియా యూనిట్ 2 ప్లాంట్ హెడ్ శరత్ సూరత్ అన్నారు.ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు మా సానుకూల, సమానత్వంతో కూడిన మరియు శక్తివంతమైన కార్యసంస్కృతిని పెంపొందించాలన్న అంకితభావానికి నిదర్శనం అని అన్నారు..ఈ మైలురాయిని సాధించిన మా అద్భుతమైన బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలతో ఈ విజయాన్ని ఆనందంగా ఈరోజు జరుపుకున్నామని ఆయన అన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

## ఇంటింటికి కరపత్రం పంపిణీ

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 14

జనవరి 25 నుంచి 28 వరకు హైదరాబాదులో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి కోరారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో ఐద్వా జాతీయ మహాసభల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్ని రంగాలలో మహిళల పట్ల వివక్షత లైంగిక దాడి జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మహిళల పట్ల చిన్నచూపు ఉందని ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించే విధంగా చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. చట్టసభలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయడంతోపాటు మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. మహిళలు సామాజిక, ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందాలని సూచించారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న సంఘటనలపై ఈ జాతీయ మహాసభలలో చర్చించి భవిష్యత్తు కార్య చరణ రూపొందించనున్నట్లు తెలిపారు. దేశ నలుమూలల నుండి సుమారు 1000 మంది మహిళలు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ కార్యదర్శి మనుల అరుణ అధ్యక్షురాలు కొంపెల్లి కౌసల్య, సభ్యులు జి మణెమ, డి. లలిత, ఎన్. నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీ కళావేదిక తెలంగాణరాష్ట్ర ఉపాధ్యక్షులుగా పోతుగంటి వీరాచారి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలుగు భాష,తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం తెలుగు సాహిత్యం, తెలుగుకళల పరిరక్షణ కోసం శ్రీ శ్రీ కళా వేదిక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో నిరంతరం సాహిత్య సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళావేదిక. సూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత, సామాజిక కార్యకర్త, సాహితీ రత్న డా.పోతుగంటి వీరాచారి,అక్షర సేవలను సాహిత్య సంస్కృతిక తపనను గుర్తించి, శ్రీ శ్రీ కళావేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినట్లు అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి లు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. టి. పార్థసారథి, మరియు రాష్ట్ర అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి కి కృతజ్ఞతలు తెలిపారు. నిరంతర సాహితీ కార్యక్రమాలతో ప్రపంచంలోనే అతిపెద్ద సాహితీ సంస్థగా పేరుగాంచి,సాహితి చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తున్న ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన మొట్ట మొదటి సాహితీ సంస్థ,నాన్ స్టాప్ కార్యక్రమాలతో 36 ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక. ఈ సందర్భంగా వీరాచారిని కవి మిత్రులు,బంధు మిత్రులు అభినందించారు.






# ఉచిత మగ్గం వర్క్ శిక్షణకు మహిళలు పేర్లు నమోదు చేసుకోవాలి

## అక్టోబర్ నెల 20 నుంచి మూడవ బ్యాచ్ ఉచిత మగ్గం వర్క్ శిక్షణ : 45వ వార్డు మాజీ కౌన్సిలర్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి పావని కృపాకర్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద రామానంద తీర్థ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడవ బ్యాచ్ మగ్గం వర్క్ ఉచిత శిక్షణకు మహిళలు పేర్లు నమోదు చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి పావని కృపాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు అక్టోబర్ నెల 20 నుంచి మూడవ బ్యాచ్ మహిళలకు మగ్గం వర్క్ ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణ మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాణించేందుకు తోడ్పడుతుందన్నారు. ఆసక్తిగల మహిళలు తమ పేర్లను ఈనెల 20 వరకు సెల్ : 9948039563 కి నమోదు చేసుకుని ఉచిత శిక్షణను సద్వినియోగ చేసుకోవాలని కోరారు.



# పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా డిసిసి అధ్యక్షుడి ఎంపిక

## ఏఐసిసి మాజీ జనరల్ సెక్రటరీ బిశ్వరంజన్ మహంతి

## పార్టీ కోసం పని చేసే వారికే డిసిసి పదవి

## - ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

నీలగిరి వార్త/ నల్గొండ బ్యూరో/ అక్టోబర్ 14

డిసిసి అధ్యక్షుని ఎంపిక పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా నిర్వహించడం జరుగుతుందని ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ విశ్వరంజన్ మహంతి అన్నారు. డిసిసి అధ్యక్షుడు ఎంపికకు సంబంధించి మంగళవారం సాగర్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య యుతంగా,పార్టీ నాయకులు, కార్యకర్త మనోభావాలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని డిసిసి అధ్యక్షుని నియామకం చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.అందులో భాగంగానే మొట్టమొదటగా నల్గొండ నియోజకవర్గంలో మొదటి సమావేశం నిర్వహించామని తెలిపారు. అనంతరం నకిరేకల్ నియోజకవర్గం మరియు సాగర్ నియోజకవర్గంలో పార్టీ శ్రేణుల అభిప్రాయం తీసుకుంటున్నట్టు వెల్లడించారు.డిసిసి అధ్యక్షుడు నియామకం తర్వాత బ్లాక్,మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎంపిక నిర్వహిస్తామని తెలిపారు.లిజిల్లాలో 10 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి డిసిసి అధ్యక్షుడు నియామకానికి సంబంధించి అందరి అభిప్రాయాలను తీసుకుంటామని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ దిశా నిర్దేశంతో పారదర్శకంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక చేయడం స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఆలోచన కనుగొనంగా పార్టీకి అంకితభావంతో పనిచేసే వారిని,అందరినీ సమన్వయంతో పార్టీని ముందుకు నడిపించే వ్యక్తిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.రాజకీయ సమీకరణలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని దరఖాస్తులను ఏఐసిసికి



అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.పార్టీలో కష్టపడ్డ వారికే డిసిసి పదవి ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వ్యక్తికి, అందరినీ సమన్వయపరిచే వ్యక్తికి, అందరి అభిప్రాయాలను తీసుకొని డిసిసి అధ్యక్షుడిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేసిన వ్యక్తికి తప్పకుండా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. అందుకు తానే ఉదాహరణ అని వెల్లడించారు.

జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పార్టీ శ్రేణులు అభిప్రాయం తీసుకున్న తర్వాత ఏఐసీసీ, టిపిసిసి నిర్ణయం మేరకు డిసిసి అధ్యక్షుడిని ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. లిసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి డిసిసి అధ్యక్షుడి ఎంపిక పారదర్శకంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులతో అభిప్రాయ సేకరణ నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. దీంతో అర్హులైన వారే డిసిసి అధ్యక్షుడిగా ఎంపిక అవుతారని పేర్కొన్నారు. మాట్లాడుతూ ఈ సందర్భంగా పలువురు డిసిసి అధ్యక్షుడి కోసం దరఖాస్తులు అందజేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

దేవరకొండ నీలగిరి వార్త

లయన్స్ క్లబ్ మిత్ర దేవరకొండ ఏర్పడిన సందర్భాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని అంజయ్య కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఇడం రాములు మాట్లాడుతూ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పట్టణంలోని పేదలకు ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించి 55 మందికి వైద్యం అందించి మందులు అందజేసినట్లు తెలిపారు 9 మందికి శాస్త్ర చికిత్సలు చేయడానికి గుర్తించినట్లు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, జెడ్ సి వనం శ్రీనివాసులు, డాక్టర్ పి జె సామ్సన్, చేరుపల్లి యల్లయ్య ఆప్తమాలిస్టు హరి , కాలనీ యువకులు విజయ్, సైదులు ,పృధ్వి ,రాజు, మహేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత కు బీఫామ్ అందజేస్తున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్

## వారి వెంట మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

నీలగిరి వార్త/ నల్గొండ జిల్లా బ్యూరో/అక్టోబర్ 14





జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ కి పార్టీ అధినేత కేసీఆర్ బి ఫామ్ అందజేశారు. ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరపున 40 లక్షల రూపాయలు చెక్కు ను అందించారు.ఈ సందర్భంగా దివంగత మాగంటి గోపీనాథ్ కూతుళ్లు కుమా రుడు, మాజీ మంత్రి, మహే శ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా నివారణకే నాఖబంది

## ఎస్సై బి ప్రవీణ్ కుమార్

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:అక్టోబర్ 14:

మునగాల:అక్రమ రవాణా నివారణకే నాఖబంది నిర్వహించడం జరిగిందని మునగాల సర్కిల్ పరిధిలోని మోతే మండలం మామిళ్లగూడెం, చెక్ పోస్ట్ దగ్గర సోమవారం జిల్లా ఎస్పీ నర్సింహా ఆదేశాల మేరకు మోతే మండలపరిధిలోని మామిళ్ళగూడెం గ్రామం వద్ద పోలీసు నాఖబందిలో భాగంగా వాహనాల తనిఖీ నిర్వహించి, ఎస్సై బి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ,పటిష్టంగా తనిఖీలు నిర్వహించామని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని అన్నారు,ముఖ్యంగా కాగితాలు లేని వెహికల్స్ మరియు గూడ్స్ వెహికల్స్ లో ప్యాసింజర్ ప్రయాణం చేసే వెహికల్స్, అలాగే ఓవర్ స్పీడ్ వెహికల్స్, అక్రమ రవాణా కార్యకలాపాలు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే దొంగలు, అనుమానితులు వీటిపై పటిష్టంగా నిఘా ఉంచి పలు రకాల వాహనాలపై తనిఖీలు చేశామని తెలిపారు. ఈనాఖబంది ద్వారా సమాజంలో ప్రజల్లో పోలీసుల పట్ల మరింత నమ్మకం కలుగుతుందని ప్రజలకు అండగా పోలీసులు ఉన్నారన్న ధైర్యం వారిలో వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 15 మంది స్టాప్, సిబ్బంది,తదితరులు, పాల్గొన్నారు.



# ఇజ్రాయిల్ గాజాలో శాంతి కపోతం ఎగిరింది

## చారిత్రాత్మక ఒప్పందాన్ని అభినందించిన శీతల రోషపతి.

నీలగిరి వార్త హుజూర్ నగర్

ఆసియా ఖండంలోని ఇజ్రాయిల్ గాజా ప్రాంతంలో యుద్ధ జ్వాలలు ఆరిపోవడం,శాంతి పునరుద్ధరణ జరగడం విశేషమని టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి మనస్ఫూర్తిగా అభినందించారు.ఒక ప్రకటనలో శీతల రోషపతి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఆ దేశ ప్రజలు కంటికి నిద్రలేకుండా, ప్రాణభయంతో జీవిస్తున్నారని,అలాంటి సమయంలో ప్రపంచ నేతల చరిత్రాత్మక శాంతి ఒప్పందం ద్వారా పవిత్ర భూమిలో శాంతి కపోతం ఎగరడం ప్రపంచానికి ఆశాకిరణమని అన్నారు.ఈ ఒప్పందంపై సంతకాలు చేసిన నేతల్లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ముందుగా సంతకం చేయడం విశేషమని, ట్రంప్ చేసిన కొన్ని పనులు విమర్శలకు గురైనా ఈ ఒప్పందం విషయంలో ఆయన పాత్ర ప్రశంసనీయమైనదని రోషపతి అన్నారు. ఈజిప్ట్ లోని శర్మ ఎల్ షేక్ నగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రపంచ దేశాల అగ్రనేతలు భారతదేశం సహా పాల్గొని ఈ చరిత్రాత్మక ఒప్పందానికి మద్దతు తెలిపారని,గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదల వంటి అంశాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయని,ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ వాతావరణంలో ఉన్న దేశాలు కూడా ఈ ఉదాహరణను అనుసరించి శాంతి దిశగా అడుగులు వేయాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు శీతల రోషపతి.ఈ కార్యక్రమంలో నాగరాజు,రాము, రాజేష్,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# జీవితాన్ని కాపాడే ప్రాథమిక నైపుణ్యం సీపీ ఆర్ పై అవగాహన కార్యక్రమం

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

ప్రజల్లో ప్రాణాలను కాపాడే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు, మంగళ వారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లింగగిరి ఆవరణలో ఆరోగ్య సిబ్బంది కి " పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుత (సీపీఆర్) అనేది గుండె ఆగిపోయిన వ్యక్తికి తక్షణం ప్రాణరక్షణ చర్య చేయడానికి ఉపయోగించే పద్ధతనీ గుండె దడ ఆగిపోవడం లేదా శ్వాస ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో ఛాతీపై ఒత్తిడి మరియు కృత్రిమ శ్వాస ఇచ్చి ప్రాణాలను కాపాడవచ్చునీ, ఒక వ్యక్తికి గుండె దడ ఆగినప్పుడు మొదటి కొన్ని క్షణాలు అత్యంత కీలకమని ఆ సమయంలో చేయడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం 2%-%3 రెట్లు పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రాథమిక నైపుణ్యం నేర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పద్మ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం, నర్సింగ్ ఆఫీసర్లు రత్న మేరీ, శివకుమార్, హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ మహిళ ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఈనెల 18న జరగబోయే బంద్ ను విజయవంతం చేయండి........ బీ.సీ.విద్యార్థి

సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ .....

బీ.సీ.సంక్షేమసంఘంనియోజకవర్గ అధ్యక్షులు ఇనుగుర్తి వెంకటరమణ చారి .....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 14**

మునగాల:బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య బిసి యువ నేత డాక్టర్ ర్యాగ అరుణ్ పిలుపుమేరకు ఈ నెల 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బందుకు పిలుపునిస్తున్నట్లు బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఇనుగుర్తి వెంకటరమణాచారి..... మాట్లాడుతూ జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు విద్యా ఉద్యోగ అధిక రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని మంగళవారం నాడు ఎమ్మెస్ కాలేజ్ ఆడిటోరియంలో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ లేకపోవడం వలన సామాజిక వెనకబాటుకు గురవుతున్నారని మండల కమిషన్ సిఫార్సుల మేరకు బీసీలకు దేశవ్యాప్తంగా రాష్ట్రాల వ్యాప్తంగా 50% పైగా రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు బీసీలు ఇప్పటికైనా చైతన్య గా ఉండి రాజ్యాధికార ఉద్యమంలో పాల్గొనాలని ఉన్నారు 18న



జరగబోయే బందులో వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు తదితర రంగాల వారు స్వచ్ఛందంగా బందులో పాల్గొని జయప్రదం చేయాలని వారుఅన్నారు, ఈకార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షులు కొక్కు వీరయ్య, వేట శివాజీ, బత్తుల రాంబాబు, వాడపల్లి నరేష్, సతీష్, ముదిరాజు వీరేందర్ గౌడ్, నరేష్ చారి, శ్రీకాంత్ వర్మ, నవీన్ నాయుడు, మహేష్ నేత, తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు ఆపద్బాంధవుగా అనంతాచారీ

శెట్టిపాలెం గ్రామపంచాయతీలో ఎవరికి

ఆపద వచ్చినా నా ప్రాణం ఉన్నంతవరకు సేవ చేస్తా

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 14**



నిత్యం ఊరులో ఉంటూ ఊరు ఊరు మంచి అయినా చెడు అయిన చూసుకుంటూ ఎవరికి ఆపద వచ్చిన తనవంతు సహాయం చేస్తూ నలుగురితో సహాయం చేస్తూ ఎందరో ప్రాణాలు కడడం లో తన వంతు కృషి ఉంది అని ప్రజలు ప్రశంసిస్తున్నారు,సర్పంచి మ్యాని పోస్టో భాగంగా వృద్ధులకు దివ్యాంగులకు 25 కేజీ ల బియ్యం నెలకు సరిపోను నిత్యావసర వస్తువులు కార్యక్రమం భాగంగా శెట్టిపాలెం గ్రామంలో ని అభాగ్య వృద్ధు రాలు అయిన లక్ష్మమ్మ కి ఈరోజు 25 కేజీ ల బియ్యం నిత్యావసర వస్తువులు ఇవ్వడం జరిగింది. వేములపల్లి మండలం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శెట్టిపాలెం గ్రామ పంచాయితీ లో ఎవరికి ఏ ఆపద వచ్చినా తాను చనిపోయేంత వరకు తన వంతు సహాయం చేస్తానని అన్నారు.

## హనుమాన్ దీక్ష వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్ 14:**

మండల కేంద్రంలోని శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో హనుమాన్ శక్తి జాగరణ సమితి జాతీయ అధ్యక్షులు మద్దిమడుగు పీఠాధిపతి కేతావత్ జయరాం గురుస్వామి ఆదేశాల మేరకు హనుమాన్ దీక్ష మద్దిమడుగు వాల్ పోస్టర్స్ హనుమాన్ శక్తి జాగరణ సమితి యువజన విభాగంజిల్లా ప్రధాన కార్యదర్శి పానగంటి మహేష్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23-10-2025 గురువారం నుండి 26-102025ఆదివారం వరకు హనుమాన్ దీక్ష పీఠాధిపతి శ్ కేతావత్ జయరాం గురుస్వామి వారి కరకమలముల మీదగా మాలధారణ జరుగును కావున మండలంలోని అన్ని గ్రామాలలో అధిక సంఖ్యలో హనుమాన్ దీక్ష సేకరించి హిందూ ధర్మాన్ని హిందువుల ఐక్యతను చాటి చూపాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట రఘునందన్ , ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి ఆనంద్, అయ్యప్ప గురుస్వామి గోలి కృష్ణ ,హనుమాన్ శక్తి జాగరణ సమితి అధ్యక్షులు కర్నాటి గోవర్ధన్, పట్టణ మాజీ ఉప సర్పంచ్ సంగెం గణేష్, పోలోజు వెంకట చారి, బచ్చనబోయిన శంకర్, గుర్రం శ్రీరాములు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు



## రోడ్లను తక్షణమే మరమ్మత్తులు చేయాలి

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచంగిపుట్టు మండలం కించయిపుట్ జీపీ జోలాపుట్ వయా నుండి రాములు గ్రామం రోడ్డు పూర్తిగా పాడై పోయింది దారపల్లి దగ్గరలో ఉన్న బ్రిడ్జి హెవీ వాహనాలు రాకపోకలతో కూలిపోయింది ద్విచక్ర వాహనాలు వెళ్ళడానికి కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందని తక్షణమే అధికారులు స్పందించాలని మండల వెస్ ఎంపీపీ పట్టుబోయి సత్యనారాయణ డిమాండ్ చేసారు.ఈ రోడ్డు లో ఆను కుని ఉన్న గ్రామాలు దారపల్లి ఇల్లోయ్ పొలం రాములు గడ్డిబంధ వర్కుగూమ్మి ప్రజలు ఎమర్జెన్స్ అవసరానికి కూడా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు తక్షణ అవసరం కోసం ద్విచక్ర వాహనాలు వెళ్ళుటకు వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో శ్రమధానం చేసారు.అధికారులు స్పందించి ఈ రోడ్డును తక్షణమే మరమ్మత్తు చేయాలనీ డిమాండ్ చేసారు తక్షణం స్పందించని పక్షంలో అన్ని గ్రామాల ప్రజలను సమీకరించి ఎంపీడీఓ ఆఫీస్ ముట్టడిస్తామని హేచ్చరిస్తున్నాము
ఈ కార్యక్రమం లో పి మధు బాలు శుక్లల్ లొకినాధ్ వసంత్ సోమేశ్ పాల్గొన్నారు.



## 40 లక్షలు ఇచ్చి ఆల్ ది బెస్ట్ చెప్పిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

జూబ్లీహిల్స్ ఎన్నికలఖర్చు తో పాటుఅభ్యర్థి సునీతకు బీఫారంఅందజేత

రేపు ఎన్నికల అధికారికి మాగంటి సునీత తన నామినేషన్ దాఖలు

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు పార్టీ అధినేత కేసీఆర్ నలభై లక్షలు అందించారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్ మాగంటి సునీతకు పార్టీ తరుపున నలభై లక్షల చెక్కును అందచేశారు.మాగంటి సునీత జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఖర్చు చేసుకోవడం కోసం పార్టీ నుంచి ఆమెకు ఈ చెక్కును కేసీఆర్ సునీతకు అందచేశారు. బీఫారం అందచేసి దీంతో పాటు పార్టీ అభ్యర్థిగా కేసీఆర్ మాగంటి సునీతకు బీఫారంను అందచేశారు. ఎన్నికల ఖర్చుకోసం నలభై లక్షలు ఇచ్చిన కేసీఆర్ సునీతకు ఆల్ దిబెస్ట్ చెప్పారు. మాగంటి గోపీనాధ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వచ్చే నెల 11వ తేదీన జరగనుంది. రేపు మాగంటి సునీత తన నామినేషన్ ను దాఖలు చేయనున్నారు. ఇప్పటికే ఆమె ప్రచారాన్ని ప్రారంభించారు.



## ఈనెల 18న జరగబోయే బీసీ బందును విజయవంతం చేయండి ......

బీ.సీ.సేనజాతీయ కార్యదర్శి

డాక్టర్ నరాల రుక్మారావు .....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 14**

మునగాల:బీ.సీ.సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య, పిలుపుమేరకు స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్వహించు తలపెట్టిన బందును విజయవంతం చేయాలని బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్మారావు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా బారాఖాతీగూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన బీసీ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అన్ని పార్టీలు కూడా బీసీలను బలపరిచి రాజ్యాధికారం దిశగా నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు దీనిలో భాగంగా ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు వాణిజ్య సంస్థలను తదితర రంగాలను బందు చేస్తున్నట్లు ఆయన పిలుపునిచ్చారు, ఈకార్యక్రమంలో బడేటి సత్యం, మాచర్ల కోటయ్య, బుర్రి హరిబాబు, అక్కెనపల్లి ఉపేందర్, సతీష్, నరేష్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## రెండు రోజుల్లో మోటార్ల రిపేర్ చేసి సాగునీళ్ళు అందిస్తాం. డి. ఈ. ఆనంద్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 14**

మునగాల:మండలపరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులోని కోదండ రామస్వామి ఎత్తిపోతల పథకం ట్రాన్స్ఫార్మర్ మరియు మోటర్లు కాలిపోవడంతో గత 20 రోజులుగా సాగునీళ్లు అందించడంలో ఇబ్బందులు తలెత్తిన మాట వాస్తవమేందని, ఇప్పటికే కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ అమర్చడం జరిగింది, మోటార్లు కాలిపోయి ఇబ్బంది తలెత్తడంతో రిపేర్లు చేస్తున్నాము, గత మూడు రోజులుగా ట్రాన్స్ఫార్మర్ మరియు మోటర్లు అమర్చేందుకు సిబ్బంది పనిచేస్తున్నారని, ఒకటి రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో రిపేర్లు చేసి రైతులకు సాగునీళ్లుఅందిస్తాం.

## చేనేత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 14:**

గట్టుప్పల్ మండల కేంద్రంలో ఇటీవల అప్పుల బాధతో చేనేత కార్మికురాలు అప్పం యాదమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న పద్మశాలి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షులు గుంటక రూప సదాశివ్, సంఘం నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. 10వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. చేనేత కార్మికులు అప్పుల బాధతో బలవన్మరణాలకు పాల్పడకుండా ఉండేలా చేతినిండా పని కల్పించి సంక్షేమ పథకాలను అందించి ఆదుకోవాలని కోరారు. వీరి వెంట చిన్న కోట్ల సప్నా రాజ్, నోముల రేఖ, మడూర్ శశికళ, ఆడెపు శాంతి, గుర్రం శ్రవణ్ కుమార్, ఏలే మహేష్ నేత, పద్మశాలి సంఘం అధ్యక్షుడు నామని జగన్నాధం,తీరందాసు రాములు, నామని బుచ్చయ్య, చెరుపల్లి సత్తయ్య, సింగిల్ విండో డైరెక్టర్ చెరుపల్లి ఆంజనేయులు, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్, చిలుకూరి ఆంజయ్య, జల్ల మారయ్య, గంజి రాములు తదితరులు ఉన్నారు.



## సమాజ సేవలో విద్యార్థులను భాగస్వాములను చేయాలి

కేయూ వీసీ ప్రతాప రెడ్డి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 14:**

నగరంలోని గాయత్రి డిగ్రీ కళాశాల వేదికగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె. ప్రతాపరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల్లో సామాజిక సేవ పట్ల అవగాహన పెంచడం ప్రోగ్రాం ఆఫీసర్ బాధ్యత అని గుర్తు చేశారు. ఎన్ఎస్ఎస్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు ఇప్పుడు ఎన్ ఎస్ ఎస్ తో పాటు మేరా యువ భారత్ అనుసంధానమైంది అన్నారు. మై భారత్ ఎన్ఎస్ఎస్ అనుసంధానం వల్ల ఎక్కువ మంది విద్యార్థులను భాగస్వాములను చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ఎన్ఎస్ఎస్ పీఓ లు అందరూ గుర్తించి ఎక్కువ మంది విద్యార్థులను సామాజిక సేవలో భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీఓ లకు అభినందనలు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఈసం నారాయణ మాట్లాడుతూ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు పెంచేందుకు యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని, ప్రతి యూనిట్ బాధ్యతగా పనిచేసి విద్యార్థులలో సామాజిక సేవ పట్ల అంకితభావంతో పనిచేయాలని తద్వారా గ్రామాలలో మరిన్ని సేవలను అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ లికార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, జిల్లా మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, కొత్తగూడెం భద్రాద్రి జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆనంద్ బాబు, ప్రియదర్శిని డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ నవీన్ బాబు, గాయత్రీ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ కె సునీల్ కుమార్, డైరెక్టర్ కుటుంబరావు, ఎన్ ఎస్ ఎస్ పీఓ ఎస్ జయప్రద, వివిధ కళాశాలల పీఓ లు పాల్గొన్నారు




## కార్పొరేటర్ ను పరామర్శించిన మేయర్

కార్పొరేటర్ భర్త హఠాన్మరణం పట్ల

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చెందిన చేసిన మేయర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బల్దియా పరిధి లోగల 8 వ డివిజన్ కు చెందిన కార్పొరేటర్ బైరి లక్ష్మీ భర్త బైరి సాంబయ్య హఠాన్మరణం పట్ల నగర మేయర్ గుండు సుధారాణి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భం గా మంగళ వారం హన్మకొండ లోని కుమార్ పల్లి మార్కెట్ ప్రాంతం లో గల వారి స్వగృహానికి వెళ్ళిన మేయర్ కార్పొరేటర్ భర్త పార్థివ దేహం పై పూలమాల ఉంచి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ కార్పొరేటర్ భర్త ఆకస్మిక మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆ భగవంతుడు వారి కుటుంబసభ్యులకు మనో నిబ్బరాన్ని ఆత్మ స్థైర్యాన్ని ఇవ్వాలని కోరుతున్నట్లు మేయర్ తెలిపారు.ఈ సందర్భం గా కార్పొరేటర్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కార్పొరేటర్లు పల్లం పద్మ గుండు చందన గురుమూర్తి శివ కుమార్ తదితరులు ఉన్నారు.



# దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై, నివాళి అర్పించిన

డాక్టర్ వన్నాల వెంకట రమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుందూరు భీష్మారెడ్డి ఇటువల మరణించగా వారి దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు - మాజీ మేయర్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు , మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు , అరూరి రమేష్ , జిల్లా ఉపాధ్యక్షులు ఏకాంతం గౌడ్ , జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రావు , వర్ధన్నపేట మాజీ మండల అధ్యక్షులు శ్రీ కుమార స్వామి , మార్క్స్ కేర్ కుందూరు కరుణాకర్ రెడ్డి , బీజేవైఎం నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాశీబుగ్గ లో శ్రీ మహాలక్ష్మి పరపతి సంఘం ఒక గొప్ప సంస్థ

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శ్రీ మహాలక్ష్మి పరపతి సంఘం గత 02 సంవత్సరాల సర్వసభ్య సమావేశం వివేకానంద కాలనీలో ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ హాజరయ్యారు.అనంతరం వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ సహకార పరపతి సంఘంలో 300 మంది మహిళలు కలిసి నడిపించడం చాలా గొప్ప విషయం, సంఘం అంటే కలిసి ఉండడం పరస్పర సహకార సంఘం ఒక్కరి కోసం అందరూ, అందరి కోసం నేను ఒక్కరు అనే భావనతో నడుస్తుంది. రెండు సంవత్సరాల నుండి కేవలం మహిళలతోనే నడిపించడం చాలా గొప్ప విషయం మనకు ఆర్థిక అవసరాల నిమిత్తం అధిక వడ్డీకి బయట ఆధారపడకుండా సంఘం సహకారంతో తక్కువ వడ్డీకి తీసుకొని అవసరాలు తీర్చుకొని బయట అధిక వడ్డీ తీసుకోకుండా ఆర్థికంగా చితకాల పడకుండా ఉంటారు. మీరు పరస్పరం ఒకరికి ఒక్కరు సహకరించుకుంటూ సమాజంలో కూడా ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉండాలని బయట సమాజానికి కూడా ఉపయోగపడాలని అని అన్నారు.అనతి కాలం నుండి భారతదేశంలో మహిళలకు అత్యున్నత స్థానం కల్పించే సంప్రదాయం మనది దానికి ప్రతీకగా మాతృదేవోభవ అని బాల్యం నుండి నేర్పిస్తారు.ఈ మధ్య కాలంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆడ శిశువులను అబార్షన్ చేయించడం వలన సమాజంలో ఆడ మగ నిష్పత్తి సమతుల్యత లోపించడం గమనించి మన ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ భేటీ బచావో భేటీ పడవో ఆడ బిడ్డను చదవించు - ఆడ బిడ్డను రక్షించు) పథకం ద్వారా గత 4 సంవత్సరాల నుండి ఆడ శిశువుల పరిరక్షణకు, అభ్యునతకు ప్రయత్నిస్తు, ఆడ మగ సమతుల్యతను కొంత వరకు మెరుగుపడటం జరిగింది.



300 సభ్యత్వలుగా ఉన్న ఈ మహాలక్ష్మి మహిళా పరపతి సంఘం అంచె అంచేలుగా ఎదుగుతూ, ఆర్థికంగా బలపడుతూ వేల సభ్యత్వలతో అభివృద్ధి చెందాలని, ఆ సంస్థ 4 సంవత్సరాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డాక్టర్ వన్నాల వెంకట రమణ వారికీ శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ భకం హరి శంకర్ గారు, కాశీబుగ్గ మండల అధ్యక్షుడు అపురూప రాజేష్ నేత , శ్రీ మహాలక్ష్మి మహిళా పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి కట్ల రాధిక , కోశాధికారి పోరాల్ల లావణ్య , సహాయ కోశాధికారి సిరిమల్లె శ్రీలత , ఆర్గనైజర్స్ సిరిపురం లావణ్య గారు, సహాయ ఆర్గనైజర్ ఆడెపు కవిత దాదాపుగా 200 మంది మహిళలు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ ఇంట్లో పేకాట 12 మంది పేకాటరాయుళ్లను అరెస్టు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధి కనకదుర్గ కాలనీలో ఓ కార్పొరేటర్ ఇంట్లో పేకాట శిబిరంపై దాడి చేసి 12 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. అందులో ముగ్గురు మహిళలు ఉన్నారు. నగరానికి చెందిన ఓ కార్పొరేటర్ ఇంట్లో పేకాట ఆడుతున్నా సమాచారంతో తనిఖీ చేసినట్టు పోలీసులు తెలిపారు.. 12 మంది పట్టుబడినట్టు, వారి నుండి 60 వేల నగదు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.



# ప్రజాక్షేత్రంలోకి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం

"సంఘటన్ సృజన్ అభయాన్"కార్యక్రమం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్లో జరిగిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసిసి పిసిసి పరిశీలకులు మంగళవారం పరకాల పట్టణంలోని "లలిత కన్వెన్షన్ హాల్" లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన"సంఘటన్ సృజన్ అభియాన్ - ఏఐసిసి మరియు పిసిసి పరిశీలకులతో" పరకాల నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ నవజ్యోతి పట్నాయక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య ,పిసిసి కో ఆర్డినేటర్ ఆదర్శ్ జైస్వాల్,అబ్జర్వర్ లుగా దుర్గం భాస్కర్ మసూద్,రేణుక పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో గుజరాత్ వేదికగా ప్రారంభమైన కాంగ్రెస్ సంఘటన్ శ్రియన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా నూతన డీసీసీ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ ఎంపిక ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు ఉంటుందని అన్నారు సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ నాయకులు,పార్టీ ప్రతినిధుల అభిప్రాయాలతోనే డీసీసీ అధ్యక్షుడి నియామకంపై ఏఐసీసీ నేతృత్వంలో టీపీసీసీ ఆధ్వర్యంలో తుది నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.బ్లాక్ స్థాయిలో నేతల అభిప్రాయంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి



అందరి అభిప్రాయం తీసుకుని ఏఐసీసీ కి అందచేస్తారని అన్నారు.ఏఐసీసీ అగ్రనాయకులు అన్ని కోణాల్లో ఆలోచించి అధ్యక్షుడి నియామకం పై నిర్ణయం తీసుకుంటారని వివరించారు.కింది స్థాయిలో నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు అధ్యక్షుడిని నిర్ణయించడం శుభ పరిణామమన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు తప్పకుండా పదవులు వస్తాయని అన్నారు అనంతరం నియోజకవర్గం లోని మండలాల నుంచి నాయకుల అభిప్రాయాలను నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు.

# వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఏఐసీసీ ప్రతినిధి అవి జ్యోత్ పట్నాయక్ దరఖాస్తు చేసుకున్న.

వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

మంగళవారం ఏఐసీసీ ప్రతినిధి అవి జ్యోత్ పట్నాయక్ కి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న రాజనాల శ్రీహరి మాట్లాడుతూ 30 సంవత్సరాల రాజకీయ నేపథ్యంలో ప్రజలకు పార్టీకి సంబంధాలతో సేవ కార్యక్రమంలో పాలుపంచుకొని ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకు వెళ్తానని కోరాను దీన్ని స్పందించిన ఏఐసిసి ప్రతినిధి సానుకూలంగా స్పందించినారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పూలపాకవరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ . రాజీవ్ యూత్ జిల్లా అధ్యక్షుడు సోలో విజయ్ తదితరులు ఉన్నారు.



# కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందించిన మంత్రి కొండ సురేఖ

చెక్కుల పంపిణీ కార్యక్రమంలో- 42వ డివిజన్

కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్. - 42వ డివిజన్లో

30 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సంక్షేమ పథకాల అమలులో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని అందులో భాగంగానే ఈరోజు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందించడం జరిగిందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. మంగళవారం రోజున శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్లో తూర్పు నియోజకవర్గానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి కొండా సురేఖ అందించినారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వివాహం జరిగిన తర్వాత చాలా రోజులు వేచి చూస్తే తప్ప కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు వచ్చేవి కావని కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కూడా వివాహాలు జరిగిన వెంటనే వారు దరఖాస్తు చేసుకోగానే జాప్యం చేయకుండా లబ్ధిదారులకు చెక్కులను అందించడం జరుగుతున్నదని అన్నారు.42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ 42 వడివిజన్లోని 30 మంది లబ్ధిదారులకు మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరిగినదని అన్నారు. చెక్కులను అందించిన మంత్రి కొండా సురేఖ కి మా డివిజన్ లబ్ధిదారులందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.



# ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

41 డివిజన్ శంభునిపేట చైతన్య నగర్ 2.అంగన్వాడి కేంద్రంలో .ఐ సి డి ఎస్. వరంగల్ ప్రాజెక్ట్ ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి పోషణ మాసం 2025 సందర్భంగా తల్లులకు పౌష్టిక ఆహారం ఆరోగ్యకరమైన వంటలపై అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకొని మందులు లేని నాణ్యమైన కూరగాయలను పెంచుకొని ప్రతి ఒక్కరూ.ఆరోగ్య కాపాడుకోవాలని తెలిపారు యుక్త వయసు బాలికలు మహిళలు రక్తహీనత నివారణకు బెల్లము నువ్వులు పాలు గుడ్లు ఆకుకూరలు చిరుధాన్యాలు. ఎక్కువ తీసుకోవాలని తెలిపారు అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఎం సి కమిటీ సభ్యులు అంగన్వాడీ టీచర్లు ప్రమీల. సుజాత ఆయాలు రమ,సుజాత, ఆశా కావ్య, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.




# ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు అంతర్ కళాశాల పోటీలలో ఘన విజయం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బొల్లికుంట వాగ్దేవి కళాశాల ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాల క్రీడా పోటీలలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. కఠినమైన పోటీతత్వం మధ్య సాఫ్ట్‌బాల్, కోకో విభాగాలలో జట్లు అద్భుత ప్రదర్శన కనబరచి రెండవ స్థానాన్ని సాధించాయి. ఈ విజయంతో కళాశాల క్రీడా రంగంలో మరొక గౌరవాన్ని సొంతం చేసుకుంది.ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి విజేతలను అభినందిస్తూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ సమాన ఉత్సాహం కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు. ఆమె క్రీడలు శారీరక సామర్థ్యాన్ని పెంపొందించడమే కాకుండా నాయకత్వ గుణాలు, సమన్వయ భావనలను పెంచుతాయని వివరించారు. విద్యార్థులు నిరంతరం ఇలాంటి పోటీలలో పాల్గొని కళాశాల పేరు మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ క్రీడా విభాగం తరఫున విద్యార్థుల కృషిని ప్రశంసించారు.




# ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సీపీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రేపు కాజీపేట లోని పి.జి.ఆర్ గార్డెన్స్ లో జరిగే నర్సంపేట శాసనసభ్యులు దొంతుమాధవరెడ్డి మాతృమూర్తి దశ దిన ఖర్మ కార్యక్రమానికి రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతుండటంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి భద్రత కోసం తీసుకోవల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

నడికుడ మండలం రాయపర్తి లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచి, ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు.మంగళవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తి లోని ప్రభుత్వ ఉన్నత , ప్రాథమిక పాఠశాలలు, రెండు అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠ్యాంశాలకు సంబంధించి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి అభ్యసన స్థాయిలను పరీక్షించారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం అమలు తీరు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకుని వంట గదులను పరిశీలించి మెనూ గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని మరింత మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉన్న రెండు అంగన్వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న మెనూ చార్ట్ ను జిల్లా కలెక్టర్ అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న కార్యక్రమాలను గురించి ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రాలలోని వంట గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ రాణి, మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల స్వామి, భరత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫర్ స్టేషన్ నిర్వహణసమర్థవంతం గా జరగాలి

## నగర మేయర్ గుండు సుధారాణి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ట్రాన్స్ ఫర్ స్టేషన్ నిర్వహణ సమర్థవంతం గా జరగాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు.వరంగల్ పరిధి పోతన నగర్ లో బల్దియా నిర్వహిస్తున్న సెకండ్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ ను మేయర్ మంగళ వారం ఆకస్మికం గా తనిఖీ చేసి నిర్వహణ తీరును క్షేత్ర స్థాయి లో సందర్శించి పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్ ఆవరణలో ప్లాంటేషన్ కోసం చుట్టూ వదిలిన స్థలంలో మొక్కలు నాటడానికి చర్యలు చేపట్టి ప్లాంటేషన్ జరిగేలా చూడాలని ట్రాన్స్ఫర్ స్టేషన్ లో లీచెట్ అనేది నిలువ ఉండకుండా డ్రైన్ ద్వారా వెళ్ళి స్టోర్ పాయింట్ లోకి చేరుకునే విధం గా ఏర్పాటు ఉండాలని ట్రాన్స్ఫర్ స్టేషన్ చెత్త తో కూడిన డంప్ యార్డ్ లాగా ఉండకుండా ఎప్పటికపుడు ఆవరణ ను శుభ్రం గా ఉంచుతూ ఇండోర్ మధ్య ప్రదేశ్ లో ఏవిధం గా పరిశుభ్రం గా నిర్వహిస్తునారో ఆ తీరు గా ఉండేలా చూడాలని సమయ నిర్వహణ ను పాటిస్తూ స్వచ్ఛ ఆటో ల ద్వారా వచ్చే చెత్త ను ఎప్పటికపుడు డంప్ యార్డు కు తరలించాలని ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో రెండు వాటర్ సర్వీసింగ్ పాయింట్ ను ఏర్పాటు చేసి చెత్త అందజేసిన అనంతరం వాహనాలు వాటర్ సర్వీసింగ్ చేసుకోని వెళ్ళే లా చూడాలని తద్వారా వాహనాలలో మిగిలిపోయి ఉండే లీచెట్ తొలగించబడి వాహనాలు దెబ్బతినకుండా మరమ్మతులకు గురికాకుండా దీర్ఘ కాలం పనిచేస్తాయని ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో పని చేసే సిబ్బంది మాస్క్ లు గ్లౌజులు తప్పని సరిగా ధరించాలని వాహనాలకు చిన్న చిన్న రిపేర్లు ఉంటే డ్రైవర్ లు వాటిని సరిచేసుకోవాలని ప్రస్తుతం ఉన్న కంటైనర్ లకు తోడు అదనం గా మరో కంటైనర్ అందుబాటు లో ఉంచుకుంటూ చెత్త తరలింపు లో జాప్యం జరగకుండా చూడాలని ట్రాన్స్ ఫర్ స్టేషన్ కు సంబంధించిన హార్టికల్చర్ ఇంజనీరింగ్ పనులకు సంబంధించి ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయం తో పని చేయాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవి కుమార్ మహేందర్ డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను ఏ ఈ లు నరేష్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో

## పాల్గొన్న వరంగల్ ఎంపీ, ఏఐసీసీ పరిశీలకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ నాయకులు, పార్టీ ప్రతినిధుల అభిప్రాయాలతోనే డీసీసీ అధ్యక్షుడి నియామకంపై ఏఐసీసీ నేతృత్వంలో టీపీసీసీ ఆధ్వర్యంలో తుది నిర్ణయం తీసుకుంటుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమానికి ఏఐసీసీ పరిశీలకులు నవ జ్యోతి పట్నాయక్, మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యేలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణం, పార్టీ బలోపేతం దిశగా కార్యకర్తలు, నాయకుల సమిష్టి అభిప్రాయాల ఆధారంగా అధ్యక్షుడిని పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షుడి ఎంపికలో అందరి అభిప్రాయాలను గౌరవించి, పార్టీ ఐక్యతను బలపరుస్తూ ముందుకు సాగుతామని తెలియజేసారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు తప్పకుండా పదవులు వస్తాయని ఎంపీ పేర్కొన్నారు.



# వరంగల్, ఖిలా వరంగల్ మండలాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన

## రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.







వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పేదింటి ఆడపడుచులపాలిట వరమని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ పట్టణంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్ లో మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధి లోని వరంగల్ , ఖిలావరంగల్ మండలాలకు చెందిన 530 మంది లబ్ధిదారులకు 5 కోట్ల 30 లక్షల 61 వేల 480 రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను, 103 మందికి 35 లక్షల 37 వేల 700 రూపాయల చీఫ్ మినిస్టర్ రిలీఫ్ చెక్కులు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువ పత్రాలను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లిలకు మేమున్నామని భరోసా ఇస్తూ ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.అందరికీ సమాన న్యాయం చేయడం, నిరుపేదల కుటుంబాలు వెలుగులు నింపడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు పోతున్నదని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమం అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూన్నదని అన్నారు . ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగని, మహిళ లక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ. 10 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందుతున్నాయన్నారు. ఉచిత బస్సు సౌకర్యం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఉగాది నుండి సన్న బియ్యం పథకాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.రైతుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఉచిత విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సహాయం, మద్దతు ధర వంటి వాటిని ప్రవేశపెట్టి రైతులకు ఇబ్బంది లేకుండా ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని తెలిపారు.వరంగల్ తూర్పు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళుతున్నట్లు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే 4వేల పైగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, అర్హత గల వారు దరకాస్తూ చేసుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గంకు ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం ప్రభుత్వం 200 కోట్లను నిధులు కేటాయించిందని, త్వరలోనే వరంగల్ తూర్పు లో భూమి పూజ చేస్తామన్నారు. త్వరలోనే సమీకృత వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంను ప్రారంభోత్సవం చేస్తామని మంత్రి తెలిపారు.కార్పొరేటర్లు ముసక మల్ల అరుణ సుధాకర్, డీ .కుమారస్వామి, సోమిశెట్టి ప్రవీణ్, ఉమా దామోదర్, పోశాల పద్మ, చింతాకుల అనిల్, భోగి సువర్ణ, కావేటి కవిత, పల్లం పద్మ, గుండు పూర్ణ చందన,డిఆర్ ఓ విజయలక్ష్మి, ఉప కమిషనర్ ప్రసన్నారాణి, తహశీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నరకాసుర వధ ఉత్సవ పోస్టర్ ఆవిష్కరించిన

## మంత్రి కొండా సురేఖ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఈనెల 19వ తారీఖున జరుగు ఉత్సవములు తిలకించడానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ కోరారు.మంగళవారం రోజున నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో హనుమకొండలో ఉన్న రాంనగర్ తన నివాస గృహంలో నరకాసుర వద ఉత్సవ పోస్టర్లను మంత్రి శ్రీమతి కొండ సురేఖ ఆవిష్కరించినారు పూర్వంలో జరిగిన సంఘటనలు నేటి తరానికి తెలియజేయడానికి దీపాలు పండుగ సందర్భంగా నరక చతుర్దశి రోజు నరకాసుర వద ఉత్సవాలు ఎంతో ఉపయోగపడుతుందన్నారు ప్రతి వ్యక్తి దైవభక్తి కలిగి ఉండాలని అలాంటప్పుడే సమాజం ప్రశాంతంగా ఉంటుందన్నారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నరకాసర వద ఉత్సావ కమిటీ ప్రతినిధులు మరుపల్ల గౌతం అవునూరి రామ్మూర్తి దూడ బాల కొమురెల్లి వనం మధు శెట్టి మోహన్ టం టం నరసింహ కుండె రాజు అవునూరి అయిలేశం మరుపల్ల శివ కాటం సతీష్ లు ఉన్నారు.



# పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు

## - డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు- బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకంపై వీడియో- కాన్ఫరెన్స్ -ద్వారా జిల్లా కలెక్టర్లతో - సమీక్షించిన డిప్యూటీ సిఎం

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 14:

బకాయిల కోసం తరగతి గదుల నుంచి పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం మంగళవారం హైదరాబాద్ నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకంపై, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం క్రింద ప్రైవేటు పాఠశాల యజమానులు వారి పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని, విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజు కట్టమని అడగటం, విద్యార్థులను బయటకు పంపడం వంటి వాటికి పాల్పడితే తీవ్రంగా పరిగణించి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యజమానులతో సమావేశమై పిల్లలను ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. విద్యారంగంపై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని, బకాయిల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రైవేట్ స్కూల్స్ తో బెస్ట్ అవైలబుల్ స్కూల్ క్రింద ఎంఓయూ చేసుకునే సమయంలోనే ఫీజులను దృష్టిలో ఉంచుకొని



పిల్లలను ఇబ్బంది పెట్టకూ డదనే నిబంధన ఉంటుందని అన్నారు. పిల్లలను బయటకు పంపడంపై తీవ్రంగా పరిగణి ంచాలని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యా హక్కు చట్టం నిబంధనలను కలెక్టర్ లు పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ పిల్లలను అవసరమైతే మరో బెస్ట్ అవైలబుల్ స్కూలుకు వెంటనే బదిలీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీక్ష లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో దసరా తర్వాత పిల్లల అటెండెన్స్ గమనించాలని, సంబంధిత పాఠశాల యజమానులతో చర్చించి పిల్లలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ పరిపాలన అధికారి ఏ. నారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల సంక్షేమంకోసం పాటుపడాలి

## సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల

## టౌన్ యూత్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా అద్దంకి, దోమకొండ

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 14:

నూతనంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం టౌన్ యూత్ కమిటీ నాయి బ్రాహ్మణుల సంక్షేమాభివృద్ధి కోసం పాటుపడాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం నగరంలోని నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో మంగళవారం నూతన నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం టౌన్ యూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఖమ్మం టౌన్ యూత్ ప్రెసిడెంట్ గా అద్దంకి రవి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా గుండ్లపల్లి నరేష్, సురభి కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గా జూలూరు మహేష్, జనరల్ సెక్రటరీ గా దోమకొండ మధు, సెక్రటరీ గా ఆలేటి రవితేజ, యూత్ కోశాధికారిగా జూలూరి నాగరాజు, యూత్ ప్రచార కార్యదర్శిగా యలమందల నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, నగర కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# హిందువుల సొమ్ముతో హిందూ దేవాలయాలు నిర్మిస్తే మీకేంటి నష్టం షర్మిలమ్మ.... బిజెపి కృష్ణారావు..

మార్కాపురం అక్టోబర్ 14 నీలగిరి వార్త ప్రతినిధి.



మార్కాపురం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల వ్యాఖ్యానించిన వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం నుండి దళితవాడలలో హిందూ దేవాలయాలను నిర్మించాలని నిర్ణయిస్తే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ఆ సొమ్మును సేవలకు ఉపయోగించండి అని వ్యాఖ్యానించడం సబబు కాదని అన్నారు. వివిధ మతాలలో ఎన్నో ఆదాయాలు ఉన్న వాటిని పక్కన పెట్టి కేవలం హిందూ దేవాలయాల నుండి వచ్చే సొమ్ముతో హిందూ దేవాలయాలు నిర్మించుకోవడం జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలా వ్యాఖ్యానించడం మంచిది కాదని అన్నారు. పేదలకు చేయవలసిన సహాయం కూటమి ప్రభుత్వం ఏదో రూపేనా చేస్తుందని, మీకు అంత సేవలు చేయాలి అనిపిస్తే మీ వద్ద ఉన్న సొమ్మును తీసి దానధర్మాలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కోటపాటి శ్రీకాంత్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు ఏ సుబ్బారావు మైనార్టీ మోర్చా నాయకులు బాషా అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి కి జిల్లా డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలి

జిల్లా యువజన కాంగ్రెస్ వినతి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్ష పదవిని ప్రముఖ విద్యావేత్త – కార్యకర్తలకు భరోసా "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ని నియమించాలని శ్రీనివాస్ మనె, ఏఐసిసి పరిశీలకులు, హంగళ్ ఎమ్మెల్యే ( కర్ణాటక) కి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కిమ్ ఫహద్ వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా కిమ్ ఫహద్ మాట్లాడుతూ నరేందర్ కు కరీంనగర్ లోని వివిధ విభాగాల కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుండి నరేందర్ రెడ్డి పార్టీకి అంకితభావంతో పని చేస్తున్నారని పార్టీ సూచనల ప్రకారం విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని ముఖ్యంగా బడకు బలహీన వెనుకబడిన వర్గాలకు సైతం పనిచేస్తున్నాడని ముఖ్యంగా కార్యకర్తలకు భరోసా కల్పిస్తున్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదుపట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో స్వల్ప ఓట్లతో ఓటమి పాలైనప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడానికి చొరవ తీసుకుంటున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఎండి అజీమ్, రాచర్ల శ్రీనివాస్, నయీముద్దీన్, ఆసిఫ్, సిద్ధూ, రవి, శ్రీకాంత్,అనిల్, రవితేజ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# టిటిఐ భవనాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రం సమీపంలోని ఎన్‌హెచ్-44 పక్కన ఉన్న ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ భవనాన్ని మంగళవారం జిల్లా పోలీస్ అధికారి యం. రాజేష్ చంద్ర సందర్శించారు. ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ తో పాటు అడ్మిన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,ఈ భవనాన్ని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, మైనర్ డ్రైవింగ్ చేసిన వారికి అవగాహన కల్పించడం, అలాగే ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌గా ఉపయోగించబోతున్నాం. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచే దిశగా ఈ సెంటర్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది అని తెలిపారు.అదేవిధంగా ట్రాఫిక్ నియమాలపై శిక్షణ ఇవ్వడం, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాలు ఈ సెంటర్ ద్వారా నిర్వహించబడతాయని ఎస్పీ పేర్కొన్నారు. సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలంటూ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ కి జిల్లా ఎస్పీ సూచనలు జారీ చేశారు. జిల్లా ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ ప్రజలను విజ్ఞప్తి చేశారు.



# భారతీయ జనతా పార్టీ పోరాట ఫలితం రాజన్న దేవాలయంలోనే కోడెమొక్కులు అర్జిత సేవలు

బీజేపీ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది రాజన్న దేవాలయానికి సంబంధించిన విషయంలో ప్రభుత్వం దిగివచ్చి రాజన్న దేవాలయంలోనే కోడెమొక్కులు అర్జిత సేవలు అన్నీ కూడా రాజన్న దేవాలయంలోనే నిర్వహిస్తామని సర్కులేట్ విడుదల చేయడం భారతీయ జనతా పార్టీ పోరాట ఫలితం కేంద్ర మంత్రి పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చేన్నమనేని వికాస్ భారతీయ జనతా రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అందరు కూడా చేసినటువంటి పోరాటాల ఫలితమే ఈ యొక్క రాజరాజేశ్వర స్వామి దేవాలయం లో మళ్ళీ యధావిధిగా కార్యక్రమాలు అన్నీ కూడా జరుగుతాయని ఈ ప్రభుత్వం ప్రకటించడం జరిగింధది దీనికి సహకరించినటువంటి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు బిజెపి కార్యకర్తలకు నాయకులకు వేములవాడ అర్బన్ మండల పార్టీ పక్షాన ధన్యవాదములు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి శంకర్ రేగుల పరుశురాం గుండెకార్ల లక్ష్మణ్ చంద్రగిరి ప్రశాంత్ కొలనూరి సంజీవరెడ్డి చోక్కల మధు బియ్యాల మధురావు ఎడ్ల హరీష్ గుగ్గిళ్ళ చిన్నా రాగుల రామకృష్ణ పేరంగాని మల్లేశం దామోదర్ రెడ్డి రేగుల మల్లేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# ఎస్జిఎఫ్ కరాటే పోటీల్లో ప్రవేట్ స్కూల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రవేట్ స్కూల్లో విద్యార్థుల రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ఒకినావా అకాడమి ఫౌండర్ అబ్దుల్ మన్నన్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో జరిగిన కరాటే పోటీలలో రాజన్న సిరిసిల్ల ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఫౌండర్ అబ్దుల్ మన్నన్ తెలిపారు మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోకరాటే పోటీలు నిర్వహిస్తున్నాదన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కరాటే టోర్నమెంట్ ను గోదావరిఖని ఆర్సివో క్లబ్ లో ఆదివారం నిర్వహించగా, ఈ పోటీల్లో రాజన్న సిరిసిల్ల జట్టు నుండి అండర్ -17 విభాగంలో వేములవాడ పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ స్కూల్ భావివ్య, వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి నిర్మల స్కూల్ కు చెందిన ఘర్షిత్, షఫీక్ బంగారు పతకాలు సాధించి, రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కిడ్స్ కాన్వెంట్ చెందిన అండర్ -17 విభాగంలో పవన్ రాజ్, అండర్ 14 విభాగంలో అనన్య, వాణి విద్యాలయంకి చెందిన సూర్య ప్రకాష్ సిల్వర్ సాధించినట్టు పేర్కొన్నారు. విజేతలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అజ్మీర్ రాందాస్, జిల్లా ఎస్జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్, కిడ్స్ కాన్వెంట్ స్కూల్ కరస్పాండెంట్ దరక్షన్ వసిఫియా, నిర్మల స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ అర్సి, వాణి విద్యాలయం కర్రస్పాండెంట్ అనంతరెడ్డి, అభినందించారు.ప్రవేట్ స్కూల్లో విద్యార్థులురాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికుఒకినావా అకాడమి ఫౌండర్ అబ్దుల్ మన్నన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో జరిగిన కరాటే పోటీలలో రాజన్న సిరిసిల్ల ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఫౌండర్ అబ్దుల్ మన్నన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి



సంవత్సరం ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరాటే పోటీలు నిర్వహిస్తున్నరు ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కరాటే టోర్నమెంట్ ను గోదావరిఖని ఆర్సివో క్లబ్ లో ఆదివారం నిర్వహించగా ఈ పోటీల్లో రాజన్న సిరిసిల్ల జట్టు నుండి అండర్ -17 విభాగంలో వేములవాడ పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ స్కూల్ భావివ్య వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి నిర్మల స్కూల్ కు చెందిన ఘర్షిత్ షఫీక్ బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు కిడ్స్ కాన్వెంట్ చెందిన అండర్ -17 విభాగంలో పవన్ రాజ అండర్ 14 విభాగంలో అనన్య వాణి విద్యాలయం కి చెందిన సూర్య ప్రకాష్ సిల్వర్ సాధించినట్టు పేర్కొన్నారు విజేతలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అజ్మీర్ రాందాస్ జిల్లా ఎస్జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్ కిడ్స్ కాన్వెంట్ స్కూల్ కరస్పాండెంట్ దరక్షన్ వసిఫియా నిర్మల స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ అర్సి వాణి విద్యాలయం కరస్పాండెంట్ అనంతరెడ్డి, అభినందించారు.

# ఏఐసిసి పరిశీలకుడికి రాజేందర్ రావు ఘన సన్మానం

డిసీసీ కార్యాలయంలో ప్రెస్ మీట్ కు హాజరు..

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త :**

కరీంనగర్ డిసిసి, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం కోసం కరీంనగర్ విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకుడు శ్రీనివాస్ మానే (హంగల్ ఎమ్మెల్యే కర్ణాటక) ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణను మర్యాదపూర్వకంగా పూర్వకంగా కలిశారు. వారిద్దరితో పలు అంశాలపై చర్చించారు. అనంతరం డిసిసి కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో వెలిచాల రాజేందర్ రావు ఏఐసీసీ పరిశీలకులు, కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు.




# పత్తి క్షేత్ర ప్రదర్శన....

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

నాథ్ బయో జీన్స్ ఇండియా నూతన పత్తి రకం నాథ్ సంకేత్ బీజి 2 ఫీల్డ్ కొత్తపల్లి రెడ్డి రామయ్య పల్లె గ్రామంలో ఒగ్గరి జగన్ అనే రైతు చేనులో పత్తి మెగాఫిల్డ్ డే ప్రదక్షణ కేంద్రాన్ని నాథ్ బయో జీన్స్ ఇండియా లి. కంపెనీ ఏర్పాటు చేశారు . నాథ్ సంకేత్ ఎక్కువ దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకం , రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుందనీ ,పత్తి తీయుట సులభంగా ఉంటుందనీ ,ప్రస్తుత కాలంలో తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడిని ఇచ్చే హైబ్రిడ్ రకం నాథ్ సంకేత్ అని కంపెనీ ప్రతినిధులు తెలిపినారు.శివ ప్రసాద్ రావు ఏజీఎ నాంపల్లి,తిరుపతి డి. ఆర్. ఎం , డిస్ట్రిబ్యూటర్ దుర్గాదేవి ట్రేడర్స్ సురేష్ బాబు , ఆశిష్ , డీలర్స్ కార్తికేయ ఎంటర్ప్రైజెస్,శ్రీ రాజరాజేశ్వర ఎంటర్ప్రైజెస్, కంపెనీ ఎన్ .ఎఫ్ .ఏ మహేందర్ , జీవన్ వెలిచాల , దేశరాజు పల్లి , కొత్తపల్లి గ్రామాల ప్రజలు సుమారు 240 మంది పాల్గొనడం జరిగింది అని తెలిపారు.



# రుద్రంగి మండల కేంద్రంలో పోషణ మాస ఉత్సవాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి జడ్పిహెచ్ఎస్ స్కూల్ లో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మరియు సుప్రవైజర్ మమత ఆదేశాల మేరకు పోషణ మాస ఉత్సవాల లో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది అందులో ఎందుకైనా విద్యార్థులకు ఫస్ట్ సెకండ్ థర్డ్ బహుమతులు ఇవ్వడం జరిగింది బాలికలకు రక్తహీనత గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది అందులో ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజ్ లు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యయులు సమ్మిరెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం అంగన్వాడీ టీచర్లు కోమిరే మంజుల జ్యోతి కవిత శారద అనసూయ సరిత ఆయలు పిల్లలు కిషోర బాలికలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# అక్టోబర్ 15 వ తేదీ నుంచి గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




రాజన్న జిల్లాలో ఉన్న 95 వేల పశువులకు ఈ నెల 15 వ తేదీ నుంచి వచ్చే 14వ తేదీ వరకు గాలికుంట నివారణ టీకాలు వేయనున్నట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ప్రతి ఏడాది ప్రభుత్వ పశువులకు రెండు సార్లు ఈ టీకాలు ఉచితంగా వేస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని 13 మండలాల్లో 19 టీంలు ఈ టీకాలు పంపిణీ చేస్తాయని వెల్లడించారు ఈ కార్యక్రమాన్ని కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలెక్టర్ ఎం. హరిత కలిసి ప్రారంభిస్తారని తెలిపారు. జిల్లాలోని పశువులు యజమానులు తమ జీవాలకు టీకాలు వేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి కోరారు

# ప్రముఖ నేతలను మర్యాదపూర్వకంగా కలిసిన పూదరి సత్తయ్య గౌడ్

**నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 14 :**

పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుధీల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్ రావు, రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సమావేశం మంథని నియోజకవర్గంలో ఉన్న ఎఐసీసీ అబ్జర్వర్ క్యాంపు కార్యాలయంలో జరిగింది. పూదరి సత్తయ్య గౌడ్ ఈ సందర్భంగా నాయకులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.



# బ్రతుకు భారంగా మారిన రేషన్ వ్యవస్థ

-కామారెడ్డి జిల్లా లీగల్ అడ్వైజర్ ముస్తాక్ ఆవేదన

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**



ప్రజా పంపిణీ లో తెలంగాణ రాష్ట్రం లోనే కామారెడ్డి జిల్లాలో రేషన్ బియ్యం పంపిణీలో మొదటి స్థానంలో ఉంచిన రేషన్ డీలర్లకు బతుకు భారం గా మారినది.కామారెడ్డి జిల్లా లీగల్ అడ్వైజర్ ముస్తాక్, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగస్టు, ఐదు నెలల నుంచి సెంట్రల్ కమిషన్ సెప్టెంబర్ మరియు అక్టోబర్ రెండు నెలల నుంచి రాష్ట్ర వాటా కేంద్రం వాటా డీలర్ కమిషన్ రూపాయలు సుమారు 7 నెలల నుంచి విడుదల కాలేదు. గ్రామీణ ప్రాంతాల నుంచి మున్సిపల్ , గ్రేటర్ ల నుంచి రేషన్ షాప్ రెంట్ మరియు హమ్మలి దిగుమతి , గుమస్తా జీతం ఇవ్వాలని పరిస్థితుల్లో డీలర్లు ఉన్నారు. కామారెడ్డి జిల్లా లీగల్ అడ్వైజర్ ముస్తాక్ ఆవేదన వ్యక్తం చేస్తూ పెద్ద పండుగ విజయదశమి దసరాకు కుటుంబానికి నూతన బట్టలు కూడా ఇప్పించలేము. మరి ఎప్పుడు రెండోవ పెద్ద పండుగ దీపావళికి పిల్లలకు టపాకాయలు షాప్ కు పూజలకు కూడా చేతిలో చిల్లి గవ్వలేక విలవిలాడుతున్న రేషన్ డీలర్లు దగ్గర చిలి గవ్వలేక ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డీలర్లకు రావలసిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాము.కామారెడ్డి జిల్లా లీగల్ అడ్వైజర్ ముస్తాక్ డిమాండ్ చేశారు.ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగస్టు, ఐదు నెలల నుంచి సెంట్రల్ కమిషన్ సెప్టెంబర్ మరియు అక్టోబర్ రెండు నెలల నుంచి రాష్ట్ర వాటా కేంద్రం వాటా డీలర్ కమిషన్ రూపాయలు సుమారు 7 నెలల నుంచి విడుదల కాలేదు. గ్రామీణ ప్రాంతాల నుంచి మున్సిపల్ , గ్రేటర్ ల నుంచి రేషన్ షాప్ రెంట్ మరియు హమ్మలి దిగుమతి , గుమస్తా జీతం ఇవ్వాలని పరిస్థితుల్లో డీలర్లు ఉన్నారు. అతి పెద్ద పండుగ విజయదశమి దసరాకు కుటుంబానికి నూతన బట్టలు కూడా ఇప్పించలేము. మరి ఎప్పుడు రెండోవ పెద్ద పండుగ దీపావళికి పిల్లలకు టపాకాయలు షాప్ కు పూజలకు కూడా చేతిలో చిల్లి గవ్వలేక విలవిలాడుతున్న రేషన్ డీలర్లు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డీలర్లకు రావలసిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# పచ్చని అడవితల్లి కి అక్రమార్కుల వేటు





## సంరక్షకులే భక్షకులుగా మారుతున్న వైనం!??

## అంతరించిపోతున్న అడవులు

## చోద్యం చూస్తున్న అధికారులు.

## మమ్మల్ని ఆపేదెవరు అంటున్న వ్యాపారులు.!!

**మాడుగుల/చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

పర్యావరణానికి మూలాధారమైన అడవి తల్లి గుండెల్లో అక్రమార్కులు గొడ్డలి వేటు వేస్తుండడంతో, అడవిని కాపాడాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో నిద్రపోతుండడంతో పచ్చని అడవి తల్లి కాస్త అంతమయ్యే పరిస్థితి కనిపిస్తుంది. జేబులు నింపుకునేందుకు అక్రమార్కులు అడవి నుండి కలపను తీసుకువచ్చి వ్యాపారులకు అందజేయడం వ్యాపారులు వాటిని బెరడు తీసి ఇతర ప్రాంతాలకు తరలించి తమ గల్లా పెట్టెలు నింపుకుంటూ అడవి తల్లికి గుండెల్లో గొడ్డలి వేటు వేస్తున్నారనడానికి నిదర్శనాలు ఎన్నో.అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం లో ముకుందపురం కర్రల వే బ్రిడ్జి కాటా ఓనర్ కర్రల వ్యాపారి గిరి ఆధ్వర్యంలో అనేకమందిని వ్యాపారులుగా మార్చుకొని అడవి కర్రలను గ్రామంలోని కర్రల పేరుతో వందలాది లారీలు జిల్లాలో దాటించి పేపర్ మిల్లులకు రవాణా చేస్తూ తన ఖజానా నింపుకుంటున్నారని బహిరంగంగా ఆరోపణలు లేకపోలేదు. అటవీ కలప అక్రమ వ్యాపారి గిరి ని ఈ అడవి కర్ర ఎలా కొనుగోలు చేస్తున్నారని, అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నించగా, మాకు అనుమతులు అవసరం, అటవీ శాఖకు, రెవెన్యూ అధికారులకు పోలీసులకు, ప్రముఖ పాత్రికేయులకు సైతం నెల మేము కట్టుబడి కడతాము మాకెందుకు అనుమతులు, మమ్మల్ని అడిగేది ఎవరు? అందరి సహాయ సహకారాలు మాకు ఉంటాయి, మీరు విలేఖరి అయితే విలేకరుల సంఘ నేతలు మీకు ఫోను చేస్తారు వారితో మాట్లాడుతారా అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడమే కాకుండా విలేకరుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంఘటనలు లేకపోలేదు.నా వ్యాపారానికి ఏటువంటి ఆటంకం కలగకుండానేను అన్ని శాఖల అధికారులకు, స్థానికంగా ఉండే ఉన్న వాచరు నుండి జిల్లా స్థాయి అటవీ ,పోలీస్ శాఖకు నేను నెల మామూలు ఇస్తున్నాను. వారి సమక్షంలో నే వ్యాపారం చేస్తున్నాను, మాడుగుల పోలీస్ స్టేషన్, పవర్ స్టేషన్,కూడా నేను మంత్లీ ఇస్తూ అందరికీ తెలిసే నా కర్రల వ్యాపారం చేస్తున్నానని బహిరంగంగా చెబుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. అవినీతి అక్రమాలను అరికట్టాల్సిన అధికారులు పాత్రికేయులు, అడవిని రక్షించాల్సిన అటవీ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి అక్రమ వ్యాపారాలకు సహకరిస్తుండడంతో వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోందనడానికి ఇవే నిదర్శనాలుగా చెప్పవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేక ఈ అక్రమ వ్యాపారికి సహకరిస్తారో వేచి చూడాల్సిందే.

# హుకుంపేట కేంద్రంలో 1/70 చట్టానికి తూట్లు

## తగ్గదేలే.. అంటున్న గిరిజనేతరుడు వహీద్

## -అధికారులు , ప్రజాప్రతినిధులు చర్యలేవి...?

**హుకుంపేట/ చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి జిల్లా కేంద్రమైన పాడేరు కు కూతవేటు దూరం లో ఉన్న హుకుంపేట మండల కేంద్రం లో 1/ 70 చట్టాన్ని ఉల్లంఘించి గిరిజనేతరులు విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే అక్రమ నిర్మాణాలతో పాటు బహుళ అంతస్తులు, షాపులపై షాపులు నిర్మిస్తున్నారు. స్థానిక ఎన్నికలు దగ్గర పడటంతో సంబంధిత అధికారులు ఎన్నికల బిజీలో ఉంటారనే ఆలోచన తో ఇదే అదునుగా భావించిన కొంతమంది గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. పంచాయతీ అధికారులు, వీఆర్వోలు, కార్యదర్శులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటంతో అక్రమ నిర్మాణాలు యదేచ్చగా పెరిగి పోతున్నాయి. రోడ్లపైనే బహుళ అంతస్తులు నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో అధికారుల తీరుపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. హుకుంపేట సమీపంలోని జి సీ సీ డిపో ఎదురుగా హుకుంపేట మండలానికి చెందిన ముస్లిం మతానికి చెందిన వహీద్ గిరిజనేతరుడు బినామీ పేర్లతో అనుమతులు లేకుండా దర్జాగా షాపులపై షాపులు నిర్మిస్తున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారు. అక్రమ నిర్మాణాలు అరికట్టాలని ఎన్నిసార్లు సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులకు, పంచాయతీ అధికారులకు ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఫిర్యాదులు చేసినా కనీసం చలనం లేకపోవడం గమనార్హం. 1/ 70 చట్టం ఉన్నా గిరిజనేతరులు విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు ఎందుకు మౌనం దాలుస్తున్నారని గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పి ఓలు దృష్టి సారించాలని స్థానిక గిరిజనులు కోరుతున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు గిరిజన సంఘాల నాయకులు తెలిపారు.



# ఘనంగా జీసీసీ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## రోగులకు పాలు రొట్టెలు పంపిణీ

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, రాష్ట్ర జీసీసీ చైర్మన్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆయన అయ్యేరారోగ్యాలతో ఉండాలని, కేక్ కట్ చేసి ముంచంగిపుట్టు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు, బిస్కెట్లు,పంపిణీ చేసిన అనంతరం మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్ మాట్లాడుతూ రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉంటూ సుఖ సంతోషాలతో ఉండి ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని గిరిజన ప్రాంతం అభివృద్ధికై అహర్నిశలు కష్టపడుతు ప్రజా సేవకై ముందుండి నడిపించాలని మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కె సన్యాసమ్మ,రాష్ట్ర ఎస్ టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఏ తిరుపతి రావు,ప్రధాన కార్యదర్శి కె జాగత్రాయ్,పి ఏసిఎస్ చైర్మన్ ఎస్ బాబూజీ, సర్పంచ్లు వండేడబు లక్ష్మణ్, కె శివశంకర్, అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి శాస్త్రిబాబు,మాజీ మండల అధ్యక్షులు కె బలరాం, వి రామస్వామి, సీనియర్ నాయకులు



నీలకంతం పాత్రో, కె లైకోన్,రఘుపతి పాడల్,టీ మాణిక్యం,మాజీ సర్పంచ్ కె నీలకంతం,మండల ఉపాధ్యాసులు పి కామేశ్వరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ఎం చిన్నిబాబు,పిఏసిఎస్ డైరెక్టర్ ఆర్ గణపతి, ఉప కార్యదర్శి బి రామారావు, కె లోక్కిరామ్,కోశాధికారి వి జగదీష్, ఉప కోశాధికారి కె పద్మనాభం, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎం ప్రభాకర్, పంచాయతీ అధ్యక్షులు మాజీఎంపీటీసీ, పి మత్యరాజు, ఎం గోపాల్, కె కామరాజు,ఎం ప్రసాద్ పాడల్, యూ కామేశ్వరరావు,ఆర్ కృష్ణారావు,కార్యదర్శి యూ , ఆర్ ఒరిబందు, యూనిట్ ఇంచార్జ్ కె లైకోన్, సూర్యనారాయణ, బి గోపాల్,కె బలరాం,శెట్టి నవీన్ వి రామకృష్ణ, పి సంతోష్,పార్టీ అభిమానులు, కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా పిలుపు.

**మార్కాపురం అక్టోబర్ 14**

**నీలగిరి వార్తా ప్రతినిధి.**



మార్కాపురం.ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 14 వ తేదీ నుండి జరుగు సంతకాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వెన్నా హనుమా రెడ్డి పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైద్యకళా శాలలను ప్రైవేటుపరం చేయడం అంటే సామాన్య ప్రజలకు వైద్య విద్యనుదూరంచేయడమేనని ఆయన విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యాన్ని, ముఖ్యంగా వైద్య విద్యను సామాన్య విద్యార్థులకు ఉచితంగా అందించాలన్న సామాజిక దృక్పథంతో గతంలో ఎన్నడు లేని విధంగా ఒకేసారి 17 మెడికల్ కళాశాలలను మన రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. నిర్మాణ దశ చివరిలో ఉన్న మెడికల్ కళాశాలను పూర్తిచేసి వినియోగం లోకి తీసుకు రావలసిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. దేశంలోనే నేనే సీనియర్ ముఖ్యమంత్రిని అని పదేపదే చెప్పుకుంటున్న చంద్రబాబు ఆయన హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో గాని, అనంతరం విభజన రాష్ట్రంలో కానీ కనీసం ఒక్క మెడికల్ కాలేజీని కూడా తీసుకొని రాలేకపోయారని ఆయన విమర్శించారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడాన్ని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుమయులకు ఆర్థికంగా లబ్ధి చేకూర్చేందుకే మెడికల్ కళాశాలను కొంతమంది వ్యక్తులకు దారాదత్తం చేస్తున్నారని ఆయన విమర్శించారుఇప్పటికైనా ప్రజాగ్రహన్ని చవి చూడక ముందే మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయాలనే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, లేనిచో తమ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి పాలక వర్గాన్ని హెచ్చరించారు..

# చేదెక్కిన చెరకు రైతు బ్రతుకు

## ఈ ఏడాది చెరుకుగానుగాట ఊసెత్తని గోవాడ సుగర్స్ ఎం.డి వెంకటేశ్వరరావు -సభ్య రైతులు, కార్మికులకు బకాయిలు రూ.35 కోట్లు పై మాటే -బకాయిలు తక్షణమే చెల్లించాలి,- గోవాడ సుగర్స్ ను గాడిలో నడపాలి - ఏ.పి.రైతు సంఘం డిమాండ్

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలోని సహకార రంగంలో గోవాడ చక్కెర కర్మాగారాన్ని అగ్రగామిగా నిలిపిన చెరకు రైతు బతుకు.... నేడు అధికారులు, పాలకుల దుశ్చర్యలతో చేదెక్కిందని ఏ.పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో గోవాడ సుగర్స్ ఎం.డి డి. వెంకటేశ్వరరావు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గతేడాది చెరకు సరఫరా చేసిన సభ్య రైతులకు సుమారు రూ.28 కోట్ల, నాలుగు లక్షల 20,000 లు, కార్మికులకు ఏడు కోట్లు రూపాయలు బకాయిలు ఉన్నట్లు తెలియజేశారు. ఫ్యాక్టరీలో మొత్తం 660 మంది కార్మికుల పనిచేస్తుండగా వారిలో 67 మంది పర్మినెంట్ కార్మికులుండగా, 30 మంది సెక్యూరిటీ, మిగిలిన వారు ఓచర్, దినసరి కార్మికులని తెలిపారు. చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో గోవాడ సుగర్స్ పరిధిలో 22 కాటాల్లో 24,500 మంది రైతులు సభ్యులుగా ఉన్నట్లు తెలియజేశారు. ఈ ఏడాది చెరకు గానుగాట ఊసెత్తని ఎండి ఉన్నతాధికారుల నుండి ఎటువంటి ఆదేశాలు రాలేదని చెబుతున్నారు. బకాయిలు చెల్లించని కూటమి ప్రభుత్వ పాలకులు చెరకు సాగు వద్దు, మొక్కజొన్న ముద్దు అంటూ చోడవరం మాడుగుల ఎమ్మెల్యేలు చేస్తున్న ప్రచారంతో .... చెరుకు రైతు బతుకు మరింత భారమయ్యిందని రైతు కుటుంబాలు ఆవేదన చెందుతున్నాయి. కార్మికులు, కర్షకులకు బకాయిలు చెల్లించకుండా అధికార పార్టీ ఎమ్మెల్యేలు కొత్త నాటకానికి తెర ఎత్తారంటూ ఏపీ రైతు సంఘం ఆరోపిస్తోంది. ఈ ఈ ఏడాది ఫ్యాక్టరీలో క్రషింగ్ ... జరుపుతున్నది, లేనిది తెలియపరచాలని, బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. బకాయిలు చెల్లించకుండా ఫ్యాక్టరీని నిర్వీర్యం చేయాలనే దురాలోచనతో, .... మొసలి కన్నీరుతో చోడవరం మాడుగుల ఎమ్మెల్యేలు, ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మిక, కర్షకుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. అనకాపల్లి ఎంపీ, జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, మాడుగుల, చోడవరం ఎమ్మెల్యేలుకె.ఎస్.ఎన్.ఎస్.రాజు,



బండారు లు గత సీజన్లో షుగర్ ఫ్యాక్టరీకు పూర్వవైభవం తీసుకువచ్చి లాభాల బాటలో తీసుకొస్తామని, హామీలు ఇచ్చి, నేటికి వాటిని నెరవేర్చకుండా జాప్యం చేస్తూ, గోవాడ సుగర్స్ను మరింత అధోగతి పాలు చేస్తున్నారని అన్నారు. బకాయలు చెల్లించకుంటే ఫ్యాక్టరీ యాజమాన్యం పై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. రెండు నియోజక వర్గాల్లో సుమారు లక్షకు పైగా కార్మిక, కర్షక కుటుంబాలు... గోవాడ సుగర్స్ పై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలియజేశారు. ఎన్నికల ముందు అధికార పార్టీ కూటమి నేతలు లక్షలాది కార్మిక కర్షక కుటుంబాలకు ఉపాధి హామీలు ఇచ్చి, వాటిని నెరవేర్చకుండా తూతూ మంత్రంగా కబుర్లు చెబుతూ కాలం వెళ్ళదీస్తున్నారని ఆరోపించారు. గోవాడ సుగర్స్ పై రైతాంగానికి భరోసా కల్పించి, సీఎం చంద్రబాబుతో కార్మిక కర్షకుల సమస్యలపై చర్చించి తక్షణమే 35 కోట్ల రూపాయలు తీసుకొచ్చి ఫ్యాక్టరీని ఆదుకోవాలని రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కర్షకులకు బకాయిలు చెల్లించాలని, గోవాడ సుగర్స్ ను గాడిలో పెట్టి, .. కార్మిక కర్షక కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, లేని పక్షంలో రైతులు కార్మికులతో షుగర్ ఫ్యాక్టరీని ముట్టడి చేస్తామని తెలియపరిచారు. లేనిచో కార్మిక, కర్షక కుటుంబాలతో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యే కార్యాలయాలను ముట్టడి చేసి భారీ ఆందోళన జరుపుతామని దీనికి అధికార కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిందిగా తెలియజేశారు.

# గూగుల్ రాకతో విశాఖలో సాంకేతిక (టెక్) విప్లవం

## చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



గూగుల్ రాకతో విశాఖలో సాంకేతిక (టెక్) విప్లవం రాబోతుందని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ విశాఖ ఏఐ సిటీగా మారితే డిజిటల్ ఇండియాలో ఏపీ మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో స్థిరమైన విధానాలు, వేగవంతమైన అనుమతులు, మానవ వనరులు అందుబాటులో ఉండడంతో పలు టెక్ దిగ్గజాలు వస్తున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు దూర దృష్టితో సుమారు 87,500 కోట్లతో సౌత్ ఏషియాలో అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ను విశాఖలో నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి ఓ మైలు రాయి అని, దీనివలన సుమారు 5 లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఐటీ రంగం అభివృద్ధితో రవాణా వ్యాపార రంగాలన్నీ వృద్ధి చెందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు, గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, మాజీ ఎం.పి.పి. జి.వి.సత్యనారాయణ (పెదబాబు) పాల్గొన్నారు.

# సమాజ సేవకు మేము సైతం

## హుకుంపేట గిరిజన పాత్రికేయులు

**హుకుంపేట /చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



సమాజ సేవలో భాగంగా హుకుంపేట మండలంలోని మఠం పంచాయతీ అనాధాశ్రమంలో 80 మంది విద్యార్థులతో పాటు సిబ్బందికి మొత్తం 90 ప్లాస్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం ఆధ్వర్యంలో హుకుంపేట గిరిజన పాత్రికేయులు నిర్వహించారు.డివిజన్ అధ్యక్షుడు పి. సూర్యరావు మాట్లాడుతూ సమాజ సేవలో గిరిజన విలేకరులు ఎల్లప్పుడూ ముందుంటారు అన్నారు. ప్రతి సంవత్సరం రెండు మూడు సార్లు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈసారి పిల్లల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ప్లాస్కులు పంపిణీ చేశామని తెలిపారు.విద్యార్థులు శీతాకాలంలో వేడి నీళ్లు తాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆరోగ్యం బాగుంటే సమాజం బాగుంటుంది. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అందుకోవచ్చు,అని ఆయన విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు.తదనంతరం జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్కుమార్ జన్మదిన వేడుకలను కూడా ఆశ్రమంలో టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు మత్స్య రాజు , డివిజన్ ట్రెజరర్ సునీల్, డివిజన్ ఉపాధ్యక్షులు హుకుంపేట మండల అధ్యక్షులు ఆనంద్, కార్యదర్శి గంగాధర్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ట్రెజరర్ పండు, గౌరవ అధ్యక్షులు గణేష్, అఖిల్ సభ్యులు శ్రీను, టిడిపి నాయకులు బాకూరు సర్పంచ్ వెంకటరమణరాజు, శశిభూషణ నాయుడు, మాజీ సర్పంచ్ కామేశ్వరరావు, ఎంపీటీసీ కొమ్మరమ్మ, మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, పత్రికేయులు చప్పాలి శంకర్ రావు కనుక, వెంకట్, అప్పలకొండ, కోటి, పాల్గొన్నారు.




# మిత్రమండలి కుటుంబ కథా చిత్రం

ఈసారి దీపావళి పండగ సంబరాల్ని తొందరగా థియేటర్లలోకి తీసుకొస్తున్నామని, అందరూ కుటుంబంతో కలిసి మా సినిమా చూస్తూ ఆనందంగా సమయాన్ని గడపొచ్చన్నారు ప్రియదర్శి. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'మిత్రమండలి'. నిహారిక.ఎన్.ఎమ్ కథానాయిక. రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రధారులు. విజయేందర్ దర్శకత్వం వహించారు. కల్యాణ్ మంతెన, భాను ప్రతాప, విజయేందర్ రెడ్డి తీగల నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించారు. కథానాయకుడు శ్రీవిష్ణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రియదర్శి మాట్లాడుతూ ఈ సినిమా నచ్చకపోతే, తదుపరి వచ్చే నా సినిమా చూడకండి. నాకు నాని అన్న నేర్పించిన మాట ఇది. సినిమాని ఎలా ప్రేమించాలో నేర్పించిన అన్న ఆయన. సినిమాపై నాకున్న నిబద్ధతతో, ప్రేక్షకులపై నాకున్న ప్రేమతో చెబుతున్న మాట ఇది. వచ్చే నా సినిమా ఏదైనా సరే, ఇది నచ్చకపోతే మాత్రం చూడకండి. సినిమాని చూసుకున్నాక నాకు కలిగిన నమ్మకంతోనే ఈ మాట చెబుతున్నా అన్నారు. చిత్ర సమర్పకులు బన్నీ వాస్ మాట్లాడుతూ స్వచ్ఛమైన కుటుంబ వినోదం ఉన్న సినిమా ఇది. పిల్లలతో కలిసి సినిమా చూస్తూ హాయిగా ఆస్వాదించవచ్చు. దీపావళికి ముందు మేమే వస్తున్నాం. తొలి సిక్సర్ మాదే. ఆ తర్వాత వచ్చే సినిమాలూ సిక్స్‌లు కొట్టాలి. అందరూ ఎదగాలి, పరిశ్రమ బాగుండాలి. అంతేకానీ పక్క సినిమాని తొక్కుతూ, మనం మాత్రమే ఎదగాలని ఆశపడితే ఎవ్వరేం చేయలేం. ఇక్కడ సినిమా బాగుంటే చూస్తారు. బాగోలేకపోతే ఎవ్వరిదైనా సరే, పక్కనపెడతారు. గౌరవం ఇవ్వాల్సింది ప్రేక్షకులకు. మా సినిమాపై ఎవరెన్ని ట్రోలింగ్స్ చేసినా సరే, నేను పరుగెడుతూనే ఉంటా. పరుగెత్తడంలోనే నా విజయం ఉందని నాకు తెలుసు. ఎవ్వరైనా ఆరోగ్యకరంగా పోటీపడదాం' అన్నారు.




# 23న ఓటిటిలోకి ఓజి మూవీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ చిత్రం 'ఓజి సాహో ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటించగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలాన్ గా నటించాడు. డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య సెప్టెంబరు 25న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతూ ఇంకా థియేటర్స్ లో రన్ అవుతోంది. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్ గా రూ. 310 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇంతటి సంచనాలు సృష్టించిన ఓజి ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను రిలిజ్ కు ముందే భారీ ధరకు కొనుగోలు చేసింది ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్. ఇప్పుడు తమ ఓటిటీలో స్ట్రీమింగ్ చేసేందుకు డేట్ ఫిక్స్ చేసింది. ఈ నెల 23నుండి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు రానుంది ఓజి. 28 రోజుల థియేటర్ రన్ తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తోంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడతో పాటు హిందిలోను డిజిటల్ రిలీజ్ కాబోతుంది. థియేటర్స్ లో సంచలనం సృష్టించిన ఈ సినిమా క్షిలో ఎలాంటి వ్యూస్ రాబడుతుందో చూడాలి.

# అన్ని ఉద్యోగాలు వేరు..నటన వేరు

## టూమచ్ వ్యాఖ్యలపై కాజోల్ క్లారిటీ



ఇటీవల సెలబ్రిటీ టాక్ షో 'టూ మచ్'లో బాలీవుడ్ నటి కాజోల్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. నటీనటులు ఒత్తిడికి గురవుతారని తెలుపుతూ కార్పొరేట్ ఉద్యోగస్థులతో పోల్చారు. ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా ఆమె తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. ప్రతి వృత్తిని తాను గౌరవిస్తానని తెలిపారు. అన్ని ఉద్యోగాలు వేరు, నటన వేరు. షూటింగ్ సమయంలో నటీనటులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. మేం 'ది ట్రయిల్' రెండో సీజన్ కోసం ఒక ప్రాంతానికి వెళ్లాం. 40 రోజులు విరామం లేకుండా చిత్రీకరించాం. ఆ రోజుల్లో మేం ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. సరిగ్గా తినాలి. ఎప్పుడూ ఒకే లుక్‌లో ఉండాలి. అలా ఉండడం చాలా ఒత్తిడిగా ఉంటుంది. ఇది మిగతా ఉద్యోగులకు ఉండదు. ఆ ఉద్దేశంతోనే నేను పోలిక చెప్పాను. ఆఫీసులలో ఉన్నట్లు నటీనటులకు బ్రేక్ టైం ఉండదు. 9 నుంచి 5 వరకూ ఉద్యోగం చేసేవారు మధ్యలో టీ బ్రేక్ తీసుకోవచ్చు. లేదంటే కొంత సమయం విశ్రాంతి తీసుకోవచ్చు. యాక్టర్స్ అలా చేయలేరు. షూటింగ్ లో విరామ సమయంలో కూడా అందరి కళ్లు నటీనటుల పైనే ఉంటాయి. నవ్వినా, కదులుతున్నా, కూర్చున్నా.. ఏం చేసినా ప్రతిక్షణం పరిశీలిస్తూనే ఉంటారు' అని కాజోల్ తెలిపారు.

# చిరుతో జత కట్టేందుకు వస్తున్న వెంకీ

**టాలీవుడ్‌లో తనదైన శైలిలో కామెడీ, ఎమోషన్ మేళవించి ప్రేక్షకులను మెప్పించిన సూపర్‌హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి. మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ తో ఒక కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సినిమా వస్తుందన్న వార్తతోనే ఫ్యాన్స్ ఉత్సాహంలో మునిగిపోయారు. వెంకటేష్‌తో 100 కోట్ల క్లబ్‌లో చేరిన అనిల్.. ఈసారి చిరుతో మరింత భారీ సక్సెస్**






అందుకోవడం ఖాయమని మెగా అభిమానులు నమ్ముతున్నారు. ఇకపోతే ఫిలిం సర్కిల్స్‌లో ఈ సినిమా గురించి మరో సెన్సేషనల్ అప్డేట్ హల్‌చల్ చేస్తోంది. అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్లు ఇచ్చిన విక్టరీ వెంకటేష్, ఇప్పుడు చిరు సినిమాలోనూ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ వార్త చాలా రోజులుగా చర్చనీయాంశమవుతున్నా.. వెంకటేష్ షూటింగ్‌లో పాల్గొనకపోవడంతో కొంత అనుమానం నెలకొంది. అయితే ఇప్పుడు ఆ సందేహాలన్నిటికీ చెక్ పెడుతూ వెంకటేష్ అక్టోబర్ 21 నుంచి మెగాస్టార్‌తో కలిసి షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్‌తో పాటు ఎమోషన్ కలబోసిన పాత్రలో వెంకటేష్ కనిపించబోతున్నారని మేకర్స్ చెబుతున్నారు. దీంతో చిరు, వెంకీ కాంబినేషన్ మళ్లీ తెరపై చూడబోతున్న అభిమానులు సూపర్ ఎక్సైటెడ్‌గా ఉన్నారు. మొత్తానికి, మన శంకర వరప్రసాద్ గారు చిత్రం టాలీవుడ్‌లో సంక్రాంతి బరిలో భారీ సంచలనాన్ని సృష్టించబోతుందనే నమ్మకం పెరుగుతోంది.




# ధమకు పోటీగా వస్తోన్న 'ఏక్ దీవానేకి దీవానియాత్'

మడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో ఫిఫ్త్ ఇన్ స్టాల్ మెంట్ మూవీగా వస్తున్న థమ అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

ఆయుష్మాన్ ఖురానా, రష్మిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు ముంజ్య ఫేం ఆదిత్య సర్పోత్థర్ దర్శకుడు. సికిందర్ ఫ్లాప్ తర్వాత నేషనల్ క్రష్ నుండి వస్తోన్న బాలీవుడ్ ఫిల్మ్ ఇదే. ఈ సినిమా కోసం భారీగా ఖర్చుపెట్టింది మడాక్ ఫిల్మ్స్. బాలీవుడ్ ప్రేక్షకులు ఈ ఏడాది హిస్టారికల్ డ్రామా తర్వాత కాస్తో కూస్తో ఆడియన్స్ కనెక్ట్ అయ్యారంటే అవి రొమాంటిక్ లవ్ స్టోరీలకే. సైయారాకు బ్లాక్ బస్టర్ హిట్టిచ్చిన బీ టౌన్ ఆడియన్స్. గతంలో ఫ్లాపైన రొమాంటిక్ స్టోరీ 'సనమ్ తేరీ కసమ్'ను ఈ ఏడాది రీ రిలీజ్ చేస్తే సూపర్ హిట్ చేశారు. ఈ సినిమా ఇచ్చిన స్ఫూర్తితో హర్షవర్ధన్ రాణెళి మరో సారి రొమాంటిక్ డ్రామా 'ఏక్ దీవానేకి దీవానియాత్' తో థమకు పోటీగా అక్టోబర్ 21నే దిగబోతున్నాడు. థమతో హిట్ కొట్టాలని గట్టింగా కోరుకుంతుంది రష్మిక. అందుకోసం అందాలు కూడా ఆరబోసింది. మరి నార్త్ ఆడియన్స్ ఈ దీవాళికి ఎవరి ఖాతాలో హిట్టాస్తారే చూడాలి.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.